RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 365 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 24 సోమవారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

● జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దూరు



నారాయణపేట, మార్చి 23,( నగర నిజం ): నారాయణపేట జిల్లా కేంద్రంలో ఆదివారం షా గార్డెన్లో 2011-2012 విద్యా సంవత్సరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్దూరు విద్యార్థులు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులు జ్ఞాపకాల నెమరు వేసుకుంటూ ఒకరు ఒకరికి ఒకరు తాము అనుభవించినటువంటి జ్ఞాపకాలను పంచుకొని సంతోషంగా పలకరింపు జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి వేణుగోపాల్ సార్ అశోక్ కుమార్ వేగప్ప సవిత అలివేలు భాను ప్రకాష్ కృష్ణ వసంత కుమార్ శ్రీనివాస్ శంకర్ అంజనాయక్ సోమ్లా నాయక్ అనిత వరలక్ష్మి ఉపాధ్యాయులను పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించడం విద్యార్థ మొత్తం 55 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కే. వెంకటేష్, డి.కృష్ణవేణి, ఎస్. రవీందర్, నీరజ , కే.మల్లేష నీలమ్మ ,మంజుల తదితరులు పాల్గొన్నారు.
న్యూస్ సెండ్

## మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీ



నారాయణపేట,మార్చి 23, ( నగర నిజం): నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ శిబిరం నేటితో ముగిసింది. మహిళలకు జీవన ఉపాధి కల్పించేందుకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగిందని ఆమె వివరించారు. శిక్షణ ముగియడంతో శిక్షణ పొందిన మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లను ఆమె అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఈర్లపల్లి శంకర్‌ను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జింకల జంగయ్య యాదవ్,



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 23 నగర నిజం నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామానికి విచ్చేసిన షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఘన స్వాగతం పలికి శాల్వాలతో ఘనంగా సన్మానించిన జింకల జంగయ్య యాదవ్, నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజగోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్, ఆకుల జ్ఞానేశ్వర్, తోట మైపాల్, చందు, జింకల నాగేందర్, తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం




నారాయణపేట, మార్చి 23,( నగర నిజం): వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి నారాయణపేట జిల్లా కేంద్రంలో చిన్న పిల్లల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఈరోజు తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు పాతపల్లి నరసింహ చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ సంఘం తరఫున ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ భవిష్యత్తులోనూ జిల్లా కేంద్రంలో ఏకలవ్య భవనము మరియు ఏకలవ్య విగ్రహం ఏర్పాటుకు అందరం ఐక్యంగా కృషి చేద్దామని తెలుపుతూ చలివేంద్ర ఏర్పాటుకు కృషిచేసిన జిల్లా నాయకులు రామకృష్ణ,రవికుమార్ లను ప్రత్యేకంగా అభినందించారు. ప్రారంభానికి ముఖ్య అతిథులుగా ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు వై పాతపల్లి నరసింహ గౌరవ అధ్యక్షులు రాములు , జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ జిల్లా నాయకులు రామకృష్ణ,అశోక్ కుమార్,రవి,నారాయణ,రమేష్, బసప్ప,కురుమప్ప,నవీన్, కాశప్ప,కుమార్,మరియు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హరిజనవాడలో వినాయక షెడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

● ఒక్క లక్ష సొంత ఖర్చుతో వినాయక షెడ్డు ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్,







షాద్నగర్ ప్రతినిధి మార్చి 23 నగర నిజం నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్, హరిజనవాడలో సొంత ఖర్చుతో వినాయక షెడ్డులో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ కలిసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నందిగాం సింగిల్విండో చైర్మన్ తోట రాజగోపాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహ యాదవ్, జే సుదర్శన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మంజుల తులసి రామ్ నాయక్, మాజీ సర్పంచులు ఏనుగొండ రమేష్ గౌడ్, రాజు నాయక్, కావలి కృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ రూప్ సింగ్, మాజీ ఉపసర్పంచులు తోట మహేందర్, జింకల సుజాత చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుల జ్ఞానేశ్వర్, నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవపేట్ శ్రీనివాస్ గౌడ్, కల్వకుల్ శేఖర్ గౌడ్, కల్వకోల్ సుదర్శన్ గౌడ్, నాగుల మల్లేష్, తోట మైపాల్, జింకల జంగయ్య యాదవ్, రాజు, రామస్వామి నందు, కే పాండు, జంగయ్య, హనుమంత్ గౌడ్, జింకల నాగేష్, అజయ్ గౌడ్, కేశవులు, రామారావు గౌడ్, దేవేందర్, నవపేట్ వెంకటేష్, టి రమేష్, ఎన్ లింగం, టి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోచారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం





పోచారం/నగరనిజం: పోచారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ షెపర్డ్ అధ్యక్షుడు లయన్ రోయ్యురు సురేష్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లయన్స్ క్లబ్ 320 డి జిల్లా హెల్త్ క్యాంప్ చైర్మన్ లయన్ డాక్టర్ విజయ రంగా, డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఆరోగ్య ఆసుపత్రి, శ్రీ లక్ష్మీ సాయి డెంటల్ హాస్పిటల్ వైద్య సిబ్బంది శిబిరంలో పాల్గొని 300 మందికి ఉచితంగా బిపి, షుగర్, జనరల్ చెకప్, కంటి పరీక్షలు, దంత పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు, కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్ విజయ రంగా మాట్లాడుతూ గ్రామంలో నివసిస్తున్న పేద ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో ప్రశంసనీయమని అన్నారు. వైద్య సేవలు అందించిన ఆరోగ్య ఆసుపత్రి సిబ్బందికి, శ్రీ లక్ష్మీ సాయి డెంటల్ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ మల్లెల మురళి కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాదవశాత్తు గాయపడిన బాధితుడికి అండగా సరోజ్ మిత్రమండలి

● వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేసిన హైకోర్ట్ అడ్వాకెట్ సరోజ్ రెడ్డి



మార్చి 23,(నగరనిజం ప్రతినిధి)మదనపురం మండలం దుప్పల్లి గ్రామానికి చెందిన షాహేది భేగం కుమారుడు సమీర్ ప్రమాదవశత్తు కిందపడి చేయి విరిగింది.ఈ సమాచారం సరోజ్ మిత్రమండలి సభ్యులు దేవరకద్ర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు,హైకోర్టు అడ్వాకెట్ మండడి సరోజ్ కి తెలియజేసారు.వెంటనే స్పందించిన సరోజ్ రెడ్డి వైద్య ఖర్చులకోసం బాధ్యత కుటుంబ సభ్యులకు తనవంతుగా సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జహంగీర్,వడ్ల నరేంద్ర చారి,వహీద్,ఉపేంద్ర చారి,రవి తదితరులు పాల్గొన్నారు.

## నత్త నడకన కొనసాగుతున్న మంది పల్లి గ్రామపంచాయతీ భవనం నిర్మాణ పనులు



నారాయణపేట,మార్చి 23, ( నగర నిజం ): నారాయణ పేట జిల్లాలోని ధన్వాడ మండల పరిధిలోని మంది పల్లి గ్రామంలో కొనసాగుతున్న గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణ పనులు ప్రస్తుతం నత్త నడకన కొనసాగుతున్నాయి. నులను మండల స్థాయి అధికారులు గానీ జిల్లాస్థాయి అధికారులు కానీ సక్రమంగా దృష్టి పెట్టడం లేదంటూ మంది పల్లి గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని మంది పల్లి గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## సురంగల్ గ్రామంలో ఘనంగా మల్లికార్జున స్వామి బోనాల జాతర, కళ్యాణ మహోత్సవం, పోతరాజుల విన్యాసాలు



మొయినాబాద్,23(నగర నిజం) : పోతరాజుల విన్యాసాలు, డప్పుల దరువులు, శివసత్తుల పూనకాలతో శ్రీ మల్లికార్జున స్వామి ఉత్సవాలు రెండవ రోజు సురంగల్ గ్రామంలో జరిగాయి. ఈ సందర్భంగా ఉదయం మల్లికార్జున స్వామి దేవాలయంలో, మహా మంగళ హారతితో ప్రారంభించారు. అనంతరం గ్రామంలో భక్తులు స్వామి వారికి బోనాలతో నైవేద్యాన్ని పెద్ద ఎత్తున ర్యాలీతో బయలుదేరారు. దీంతో బోనాల ఉత్సవాల్లో పోతరాజుల ఆటలు, శివసత్తుల పూనకాలు, డప్పుల మోతమోగింది. స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఒగ్గు రాజులు కన్నుల విందుగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవం వేధికను పచ్చని మామిడి తోరణాలు, పూలమాలతో అలంకరించి పసుపు కొమ్ములు ఏర్పాటు చేశారు. దీంతో కళ్యాణ మండపం భక్తులకు కనువిందు చేసింది. కళ్యాణ మహోత్సవం అనంతరం అగ్నిగుండాలలో శివసత్తులు నడుచుకుంటూ వెళ్లారు. దీంతో శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు రెండవ రోజు వివిధ ప్రాంతాల నుంచి ఆయా గ్రామాల నుంచి వేలాధి మంది భక్తులు పాల్గొని ఆనందంగా తిలకించారు.

## మహత్కార్యానికి ఆహ్వానం

● ఈ నెల 26న అయ్యప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవం. విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజారోహణ..

● అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో ప్రముఖులకు ఆహ్వానాలు..



షాద్నగర్ ప్రతినిధి మార్చి 23 నగర నిజం కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఎర్రవెల్లి ప్రసన్న నాగరాచారి, కు ఆహ్వాన పత్రం అందించిన అయ్యప్ప భక్త సమాజం.ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న నందిగామ మండలంలోని అయ్యప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవం, అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన, ధ్వజారోహణ మహత్కార్యాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ నెల 26న చేపట్టే విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవానికి అయ్యప్ప భక్త సమాజం ఆహ్వానాలు పలుకుతోంది. కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, కొత్తూరు మాజీ ఎంపీటీసీ ఎర్రవెల్లి ప్రసన్న నాగరాచారి, కు ఆహ్వాన పత్రం అందించారు. కొత్తూరు మండలంలోని ప్రముఖులకు ఆహ్వానాలు అందించినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉత్సవాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రామ్ రెడ్డి, లక్ష్మయ్య యాదవ్, హరి జీవన్, నవపేట్ శేఖర్ గౌడ్, ఎల్లారం శేఖర్ రెడ్డి, అశోక్ గౌడ్, సోమ్లా నాయక్, చంద్రపాల్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, కొమ్ము కృష్ణ, బంటారం జంగయ్య గౌడ్, సి కృష్ణ గౌడ్, దాసరి నరసింహ, ఎలక్ట్రిషన్ బాలు గౌడ్, సెట్టింగ్ నరసింహ గౌడ్, రాఘవేందర్ యాదవ్, మాదారం చంద్ర మహేష్ గౌడ్, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ఉచిత విద్యను అందిస్తున్న శాంతినికేతన్ స్కూల్ చైర్మన్



సంస్థాన్ నారాయణపురం /నగర నిజం : సంస్థాన్ నారాయణపురం మండలం, జనగాం గ్రామానికి చెందిన జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో పదవ తరగతి (1993-94) చదువుకున్న పూర్వ విద్యార్థి ఎర్రుల సత్యనారాయణ అనారోగ్యం మరణించిన విషయం తెలిసిందే.. ఈ మేరకు తోటి పూర్వ విద్యార్థులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా, అతనికి ఒక కుమారుడు ఉన్నాడు, ప్రస్తుతం గట్టుప్పల్‌లో చదువుకుంటున్నట్లు తెలియగా, శాంతినికేతన్ స్కూల్ చైర్మన్ కృష్ణంరాజు పెద్ద మనసుతో ముందుకు వచ్చారు.ఆ విద్యార్థికి తన పాఠశాలలో పదవ తరగతి వరకు ఉచితంగా విద్యను అందిస్తానని కృష్ణంరాజు ప్రకటించారు. విద్యను అందించడమే పెద్ద పుణ్యం అనే ఉద్దేశంతో ఆయన తీసుకున్న ఈ నిర్ణయం హర్షణీయం. ఈ సందర్భంగా స్థానికులు, విద్యార్థి కుటుంబ సభ్యులు కృష్ణంరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి పేట జిల్లా అధ్యక్షుడి సత్య యాదవ్ కి ఘన సన్మానం



నారాయణపేట, మార్చి 23,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని నూతనంగా బాధితులు చేపట్టిన నారాయణపేట జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ కు ఆదివారం ధన్వాడ మండల బిజెపి అధ్యక్షులు శివ రాజన్న, ధన్వాడ మండల బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది.అదేవిధంగా రాబోయే స్థానిక ఎన్నికల్లో ముఖ్య నాయకుల సూచన సలహాలతో స్థానిక ఎన్నికల్లోఅత్యధికంగా గెలుపు కైవాసం చేసుకోవాలని, అదేవిధంగా అధికార పార్టీ కాంగ్రెస్ యొక్క హామీల వైఫల్యాలని ఎండగట్టాలని, ప్రజల పక్షాన పోరాడాలని, మార్గ నిర్దేశం ఇవ్వడం జరిగిందిని నాయకులు వివరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో ఘనంగా ఎంపీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి,23,(నగర నిజం): మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదిన సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ మాదాడి జశ్వంత్ రెడ్డి ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణ కేంద్రంలో గల కృష్ణాలయంలో రఘునందన్ రావు పేరు మీద అర్చన చేయించి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని పూజ కార్యక్రమం నిర్వహించి, అనంతరం రఘునందన్ రావు జన్మదిన సందర్భంగా ఇందిరాపార్క్ చౌరస్తాలో 300 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జస్వంత్ రెడ్డి , ఎల్లురామిరెడ్డి, గజ్వేల్ నియోజకవర్గ నాయకులు బందారు మహేష్, ఉప్పల మధుసూదన్, పిడిచేటి వెంకటరెడ్డి, దేవేందర్ చౌదరి, కోదండమ్ శ్రీనివాస్ రెడ్డి, పెండ్యాల శ్రీనివాస్, ఐల మహేందర్, కొన్నే రాజశేఖర్ రెడ్డి, మహిళా నాయకులు పాలకొల్లు వెంకటరామిరెడ్డి పంజాల వెంకటేష్ గౌడ్ కుమార్ ఆనంద్ గౌడ్ , బెండ సతీష్ గౌడ్ శరత్ మహిళా నాయకులు మేక ఉమా కుంకుమ రాణి ,మంతూరి మమత, చింత సరిత ,బత్తమాల స్వరాజ్యలక్ష్మి, మరియు మండల నాయకులు రంగంపేట లక్ష్మణ్, స్వామి, నవీన్ ,తదితరులు పాల్గొన్నారు

# మండల విద్యార్థులకు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందజేసిన ఎంపీ రఘునందన్ రావు



కుకునూరు పల్లి మండలం, మార్చి ,23,(నగరనిజం): మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదిన సందర్భంగా కుకునూరు పల్లి మండల స్థాయి "టాలెంట్ టెస్ట్" పరీక్షలు బిజెపి, ఎం ఆర్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు వారి నివాసంలో శాలువాతో సన్మానించి మరియు సర్టిఫికెట్, మెమెంటోలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి కుకునూరుపల్లి మండల అధ్యక్షులు అనుమల సంపత్ రెడ్డి, గజ్వేల్ బిజెపి పట్టణ అధ్యక్షులు మనోహర్ యాదవ్, ఎం ఆర్ ఆర్ యువసేన అధ్యక్షులు సదానంద్ గౌడ్, కుకునూరుపల్లి మండల ప్రధాన కార్యదర్శి నాగరాజ్, మండల బిజెపి కోశాధికారి మల్లిపెద్ది రమేష్, ప్రథమ బహుమతి విద్యార్థులు హరిప్రియ రెడ్డి, ఐశ్వర్య, లోకేష్, అవంతి, ప్రవళిక, పల్లవి, ద్వితీయ బహుమతి విద్యార్థులు క్రాంతి కుమార్, నిఖిల్, వర్ష, శరణ్య, సాయి మనస్విక, రాజేష్ చారి మరియు చిన్న రాజు గారి రాజయ్య, కాగిత బాలనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్ మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



నారాయణపేట,మార్చి 23, ( నగర నిజం ): 26న హైదరాబాదులో నిర్వహించే మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు నాయకులు వెంకటేష్ కోరారు. ఆదివారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాలలో ప్రభుత్వమే కోడిగుడ్లను ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క విద్యార్థికి గాను మధ్యాహ్న భోజనం పథకం కింద 25 రూపాయలు పెంచాలన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులను గుర్తించి జీవో తీసుకురావాలన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనియెడల ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈనెల 26న నిర్వహించే చలో హైదరాబాద్ కార్యక్రమానికి భారీ ఎత్తున హాజరుకావాలని ఆయన కోరారు.

# మక్తల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కోసం స్థల పరిశీలన



నారాయణపేట,మార్చి 23, ( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని మక్తల్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం కొరకు స్టేజ్ 2 పంప్ హౌస్ మరియు గొల్లపల్లి శివారు దగ్గర ఉన్నటువంటి ప్రభుత్వ భూములను పరిశీలించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి గారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి గారు, మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.అదేవిధంగా మక్తల్ నియోజకవర్గంలోని చందాపూర్ గ్రామంలో గత రెండు రోజుల కిందట విద్యుత్ ప్రమాదానికి గురై మరణించిన మహేష్ కుటుంబ సభ్యులను ఆదివారం మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పిటిసి లక్ష్మారెడ్డి,మాజీ ఎంపీటీసీ చంద్రకాంత్ గౌడ్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రఘునందన్ రావు జన్మదిన వేడుకలు



నారాయణపేట,మార్చి 23( నగర నిజం ):మెదక్ పార్లమెంట్ సభ్యులు శ్రీ రఘునందన్ రావు జన్మదినం సందర్భంగా ఆదివారం నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని అప్పంపల్లి గ్రామం లో కేక్ కట్టింగ్ చేయడం జరిగింది. అదేవిధంగా బీజేపీ పార్టీ లోకి నూతనంగా గోటూర్ నరసింహ రెడ్డి , కుమ్మరి మహేష్,ఎం .డి. షరీఫ్ లను సాధనంగా పార్టీ లోకి ఆహ్వానించడం జరిగింది .ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు డోకూరు తిరుపతిరెడ్డి. జిల్లా నాయకులు బండగొండ భాస్కర్ రెడ్డి నారాయణపేట కౌన్సిల్ మెంబర్ ఎల్లన్న గారి తిరుపతిరెడ్డి , సంజన్నగారి విజయ్ కుమార్ రెడ్డి మరియు గ్రామ బూత్ అధ్యక్షులు మాలే నర్సిరెడ్డి, కుమ్మరి తిరుపతయ్య , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కెసిఆర్ పై...మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి చేస్తున్న పోరాటానికి మద్దతు సంపూర్ణ మద్దతు

**• మంత్రి పొన్నం ప్రభాకర్**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి,23,(నగర నిజం): మాజీ సీఎం కెసిఆర్ పై గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి చేస్తున్న పోరుబాట పాదయాత్రకు ఆదివారం షామీర్ పేట శివారులో సంఘీభావం ప్రకటించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలు, అమలు చేసిన పథకాలు, వివిధ శాఖలో చోటుచేసుకున్న అవినీతిపై విచారణ జరుగుతున్నట్లు స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేస్తే ఎంతటి వారైనా బాధ్యులు కావాల్సిందేనని అన్నారు. రాష్ట్రాన్ని దివాలా తీయించి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శించడం కెసిఆర్ కు తగదని హితవు పలికారు. మళ్లీ అధికారంలోకి వస్తామని ఆయన అనడం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను భ్రమల్లో ముంచడమేనని ఎద్దేవా చేశారు. గజ్వేల్ మాజీ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పేరిట గజ్వేల్ లో చేపట్టిన పథకాల్లో అవినీతి, అక్రమాలు చోటు చేసుకోవడంతో పాటు మల్లన్న సాగర్, కొండపోచమ్మ రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు కెసిఆర్ న్యాయం చేయాలన్నదే తన డిమాండ్ అని పేర్కొన్నారు. సర్వం కోల్పోయిన బాధితులకు స్థానిక ఎమ్మెల్యేగా కేసీఆర్ అండగా నిలవాలని, నిర్వాసితుల పేరిట దోచుకున్న నిధులపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా కెసిఆర్ ఫా%శీ%హౌజ్ వీడి అసెంబ్లీకి రావాలని, గజ్వేల్ ప్రజల సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని, తద్వారానే తాను పొందిన రూ 58 లక్షలు జీతభత్యాలకు న్యాయం జరుగుతుందని, స్పందించని పక్షంలో కేసీఆర్ ను ఎమ్మెల్యే పదవి నుండి బర్తరఫ్ చేయాలని స్పష్టం చేస్తూ సోమవారం రాష్ట్ర గవర్నర్ కు వినతి పత్రం అందించనున్నట్లు వివరించారు. కాగా నర్సారెడ్డి, అంక్షారెడ్డి చేపట్టిన పోరుబాట పాదయాత్రకు కార్పొరేషన్ చైర్మన్లు కల్వ సుజాత, వెన్నెల గద్దర్, పిసిసి ప్రతినిధి హరి వర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు భూ%శీ%రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి ,గజ్వేల్ నియోజకవర్గ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు సినియార్ నాయకులు యూవజన కాంగ్రెస్ నాయకులు భారీగా పాల్గొన్నారు

# నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరించిన ఎమ్మెల్సీ యాదవ రెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మార్చి ,23,(నగర నిజం): గజ్వేల్ లో వాసవి మాత చలివేంద్రం నిర్వాహకుల ఆధ్వర్యంలో పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి హాజరై నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ మురళీకృష్ణ ఆలయంలో ఈ కార్యక్రమం నిర్వహించడం ఆధ్యాత్మిక శోభ అలుముకుందని. ప్రతి మనిషి జీవితంలో పంచాంగం విషయాలు ఎంతో అవసరం అని వాటి ద్వారానే ఇది నక్షత్రాలు మంచి రోజులు చూడడం జరుగుతుందని, ఇది మనిషి జీవిత గమ్యానికి ఎంతో తోడ్పడుతుందన్నారు. వాసవి మాత చలివేంద్రం ఆధ్వర్యంలో పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషం అన్నారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్సీ రాజమౌళి మాట్లాడుతూ శ్రీ వాసవి మాత చలివేంద్రం నిర్వాహకులైన అంతునూరి శివకుమార్.తోట బిక్షపతి. ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని కొనియాడారు. గజ్వేల్ పట్టణానికి వివిధ పనుల నిమిత్తం చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రతినిత్యం ఇక్కడికి రావడం జరుగుతుంది. ఈ ఎండాకాలంలో వారి దాహార్తిని తీర్చే విధంగా ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద గత ఆరు సంవత్సరాలుగా వీరు నిర్వహిస్తున్న ఈ చలివేంద్రం ఎందరికో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ మారుతి. బిజెపి నాయకులు మాదాడి జస్వంత్ రెడ్డి, నంగునూరు సత్యనారాయణ,సిద్ధి బిక్షపతి, ఆదిమూలం నారాయణ, ఉప్పల వెంకటేశం, మెట్ రాములు,.ఎ ఎంసీ డైరెక్టర్లు సిద్దిపేట శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, గోలి సంతోష్, మర్యాల శ్రీనివాస్, మర్యాల లింగం, అత్తెల్లి శ్రీనివాస్, శ్రీ కృష్ణాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న తోటి యువకులు



జగదేవపూర్ మండలం, మార్చి ,23,(నగరనిజం): గొల్లపల్లి గ్రామానికి చెందిన కోడకండ్ల సాయి కిరణ్ పది రోజుల ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే, కాగా ఆదివారం అదే గ్రామానికి చెందిన తోటి యువకులు మండల ప్రైవేట్ ఎలక్ట్రిషియన్ అసోసియేషన్ సభ్యులు బాధ్యతగ కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం వారి కుటుంబానికి అండగా నిలిచి 27000/- నగదు రూపాయలు ,బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరితో కలిసిమెలిసి ఉండే సాయి కిరణ్ మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం అన్నారు.భవిష్యత్తులో ఎలాంటి అవసరమున్నా సాయికిరణ్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మనం సంపాదించిన దాంట్లో లేని తృప్తి ఇలాంటి సేవ చేయడంలోనే సంతృప్తి ఆనందం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు కేశిరెడ్డి రవీందర్ రెడ్డి, బిఎన్ఆర్ కేఎస్ జిల్లా అధ్యక్షులు నర్ర బిక్షపతి,కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి ,శ్రీధర్,శ్రీనివాస్ నర్సింలు,కనకయ్య, వెంకటేష్, నవీన్,కుమార్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు వ్యవహారం సరికాదు దీంట్లో కాంగ్రెస్ పార్టీకి ఎటువంటి సంబంధం లేదు

**• కొందరు కావాలనే వారి వ్యక్తిగత స్వలాభం కోసం పాలుపంచుకున్నారుఇటువంటి సో కాల్డ్ నేతలను ప్రజలు నమ్మొద్దు,**



ఖమ్మం : మార్చి 23, ( నగర నిజం బ్యూరో )ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డులో గల ఓ ఫ్లాట్ ఆక్రమణలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా కొందరు సో కాల్డ్ నేతలు వ్యవహరించిన తీరుతో తమ పార్టీకి సంబంధం లేదని జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్య సురేష్ నాయక్ అన్నారు. అమాయక దళితులను వీరి స్వలాభం కోసం ముందుకు నెట్టి ఆఖరికి వారిపై కేసులు చేపించారని ఆవేదన వ్యక్తం చేశారు. మీకెందుకు మీ వెనక మేమున్నామంటూ. నమ్మబలికి ఆఖరికి నట్టేట ముంచారన్నారు. తప్పిదం కళ్ళకు కట్టినట్టు కనిపించినప్పటికీ అది మంచిదే అన్నట్లు ప్రోత్సహించడాన్నీ తప్పు పట్టారు. ఈ సందర్భంలో అధికారులపై సైతం తప్పుడు ఆరోపణలు చేయడాన్ని ఖండించారు. తప్పుడు వ్యవహారంపై కేసులు నమోదైతే కేసులు చేస్తే ... అవాస్తమని మీడియాని నమ్మించే పద్ధతిలో మాట్లాడడం సరికాదన్నారు . తమది అధికార పార్టీ అని చెప్పి తప్పుడు పనులకు పాల్పడే వారిని ప్రజలు నమ్మొద్దని సూచించారు. నిజాన్ని నిగ్గు తేల్చిన అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ వ్యవహారంలో పాలుపంచుకొని కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీయాలని చూసిన వారిపై జిల్లా పార్టీ , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దృష్టికి తీసుకువెళ్తానని పేర్కొన్నారు.

# శ్రావిక సీమంతం వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ మాజీ అధ్యక్షులు తాతా మధుసూదన్



ఖమ్మం : మార్చి 23, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం జిల్లా, ముదిగొండ మండలం, వెంకటాపురం గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్ కోటి అనంతరములు కుమార్తె శ్రావిక సీమంతం వేడుకకు సప్తపది ఫంక్షన్ హాల్ నందు హాజరై, దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ మాజీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ఈ కార్యక్రమంలో ముదిగొండ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మా రెడ్డి, ఖమ్మం రూరల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణు గోపాల్, నాయకులు బంక మల్లయ్య, పచ్చా సీతారామయ్య, మీగడ శ్రీనివాస్, దరిపెల్లి వీరబాబు, శంకర్, మచ్చా వెంకటేశ్వర్లు, జర్పుల లక్ష్మణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ సీనియర్ కాంగ్రెస్ నేత పిట్టల యాదయ్య ముదిరాజ్ మృతి



- ఇటీవల బైక్ పై నుండి జారిపడి తీవ్రంగా గాయపడ్డ పిట్టల యాదయ్య ముదిరాజ్
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి
- యాదయ్య మృతి పట్ల కాంగ్రెస్ తో పాటు వివిధ పార్టీల నేతల సంతాపం

రాజేంద్రనగర్, మార్చి 23(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత పిట్టల యాదయ్య ముదిరాజ్ ఆదివారం నాడు దుర్మరణం చెందారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ యాదయ్య ముదిరాజ్.... ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం నాడు కన్నుమూశారు. మరోవైపు కాంగ్రెస్ సీనియర్ నేత యాదయ్య ముదిరాజ్ ఆకస్మిక మరణం పట్ల కాంగ్రెస్ పార్టీతో పాటు వివిధ పార్టీలకు చెందిన నేతలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎయిర్ పోర్ట్ కాలనీ (అనంతరెడ్డి గూడ) కి చెందిన పిట్టల యాదయ్య ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కాంగ్రెస్ నేతగా కొనసాగుతున్నారు. అయితే ఇటీవల బైక్ పై ఇంటి నుండి బయలుదేరిన కాంగ్రెస్ నేత యాదయ్య ముదిరాజ్ బైక్ పై నుండి జారిపడి కింద పడటంతో తలకు బలమైన గాయం ఏర్పడింది. దీంతో అపస్మారక స్థితిలోకి చేరిన యాదయ్య ముదిరాజ్ ను కుటుంబ సభ్యులు హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం నాడు మృతి చెందారు. ప్రస్తుతం యాదయ్య ముదిరాజ్ కుమారులు ఆస్ట్రేలియాలో నివాసం ఉంటున్నారు.

**• యాదయ్య మృతి పట్ల నేతల సంతాపం**

కాంగ్రెస్ సీనియర్ నేత పిట్టల యాదయ్య ముదిరాజ్ ఆకస్మిక మరణం పట్ల రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్,పీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ మండల్ మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ సుష్మ మహేందర్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,మాజీ కౌన్సిలర్లు రాచమల్ల గీతా సిద్దేశ్వర్, మేకల వెంకటేష్ ముదిరాజ్, మాజీ కో ఆప్షన్ సభ్యురాలు సంతోష ప్రభాకర్,శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్, కొడిగంటి చంద్రారెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నేతలు బొబ్బిలి శేఖర్ ముదిరాజ్,గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు, నజీర్ బాయ్, ఉమామహేశ్వర్ ముదిరాజ్, తదితర నేతలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు యాదయ్య కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# శ్రీ ముత్యాలమ్మ - నల్ల పోచమ్మ తల్లికి మారు బోనం పెట్టిన కార్యక్రమం

- మాదిగ కుల సంఘం ఆధ్వర్యంలో





గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి, 23,(నగరనిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ శ్రీ ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా అమ్మవార్లకు కళ్యాణం మరియు అభిషేకం ,బోనాలు, సమర్పించడం జరిగింది. ఈరోజు మారు బోనం మాదిగ కుల సంఘం సమక్షంలో శ్రీ ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ తల్లికి సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కుల పెద్దలు మాట్లాడుతూ శ్రీ ముత్యాలమ్మ, నల్ల పోచమ్మ తల్లి, యొక్క అనుగ్రహం గ్రామంలోని ప్రతి కుటుంబానికి కలగాలని ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో కలిగి ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాదిగ కుల పెద్దలు గుంద్ర నర్సింలు, డాకని బిక్షపతి ,గుంద్ర రామచంద్రం, రాజి లక్ష్మి నరసయ్య, ఇది గాని దుర్గయ్య, దుర్గి నరసయ్య, డాకని దత్తయ్య, రాజి ప్రభు, నర్సి స్వామి ,గుంద్ర బాబు, తదితరులు పాల్గొన్నారు

# రైల్వే లైన్ సర్వే పనులు పూర్తి

- హర్షం వ్యక్తం చేసిన అఖిలపక్ష నాయకులు
- వికారాబాద్ నుండి కొడంగల్ వరకు....
- నారాయణపేట నుండి ఊట్కూరు మీదుగా మక్తల్ వరకు...




నారాయణపేట,మార్చి 23, (నగర నిజం ):మొన్నటి 19వ తేదీ పార్లమెంటు సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ శ్యామల కిరణ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ గారు కీలకమైన ప్రకటన చేయడం పట్ల నారాయణపేట జిల్లా రైల్వే సాధన సమితి అధ్యక్షులు డాక్టర్ సాయిబాబా లీగల్ అడ్వైజర్ రఘువీర్ యాదవ్ ప్రధాన కార్యదర్శి బండి వేణుగోపాల్ సభ్యులు సూర్యకాంత్ మాజీ కౌన్సిలర్ ఎంఐఎం నాయకులు అబ్దుల్ ఖాదర్ బిచ్చు,టిడిపి నాయకులు బాలగోపాల్ యాదవ్ జె ఎస్ ఎస్ ఎన్కోబార్ తదితరులతో పాటు అఖిలపక్షాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మళ్ళీ మళ్ళీ మార్పులు చేయకుండా వికారాబాద్ నుండి కొడంగల్ మాటూర్ రావులపల్లి దౌల్తాబాద్ దామరగిద్ద నారాయణపేట దామరగిద్ద ఉట్కూర్ల మీదుగా మక్తల్ వరకు 121. 70 కిలోమీటర్ల మీదుగా సర్వే పూర్తయినట్లు తెలిపిన రైల్వే మంత్రితో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నాయకులు పాలమూరు ఎంపీ అరుణమ్మ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నారాయణపేట నారాయణపేట మక్తల్ ఎమ్మెల్యేలు తదితరుల తదితర నాయకుల కృషి ఫలితంగా ఫైనల్ అయినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ దీనిపైన మరో మార్పులు చేయకుండా వెంటనే వెనువెంటనే పనులను పూర్తిగా ప్రారంభించాలని కోరినారు.

# లోక కళ్యాణం కోసమే గోమాత కల్యాణం

- గోమాత ఆదరణతో సకలదేవుల పూజ ఫలం
- సనాతన ధర్మ ప్రకారం గోమాత లక్ష్మీదేవి స్వరూపం
- ఏప్రిల్ 4న అంబాత్రయ క్షేత్రంలో గోమాత కళ్యాణం
- హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ రాక
- శ్రీ శ్రీ శ్రీ ఆదిత్య పరాశ్రీ స్వామి



నారాయణపేట, మార్చి 23,( నగర నిజం):లోకకళ్యాణం కోసం గోమాత కళ్యాణం కార్యక్రమం ఐదవ సారి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని అంబాత్రయ క్షేత్రం వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ స్వామి అన్నారు. ఆదివారం మండలంలోని బిజ్వార్ గ్రామంలో వెలసిన అంబాత్రయ క్షేత్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. 2021 లో మొదటిసారి గోమాత కల్యాణం నిర్వహించమన్నారు. వచ్చే నెల నాలుగవ తేదీన శుక్రవారం ఉదయం 9 .9 నిమిషాలకు 5 వ సారి నిర్వహించనున్న గోమాత కల్యాణానికి వధువు పేరు అరుంధతి వరుడు పేరు వశిష్ట వధూవరులకు గోమాత కళ్యాణం జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని ఉన్నతాధికారులకు అలాగే తెలంగాణ రాష్ట్రానికి చెందిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కు ఆహ్వానం అందజేయడం జరిగిందని తెలిపారు. సనాతన ధర్మం ప్రకారం గోమాత లక్ష్మీదేవి స్వరూపమని గోమాత ఆరాధనతో సకల దేవుళ్ళ పూజ ఫలం లభిస్తుందని తెలిపారు. కావున హిందూవు బంధువులందరూ అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# ఐకాన్ అవార్డ్ అందుకున్న కరణం కార్తీక్ రావు

- అభినందనలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్,



షాద్నగర్ ప్రతినిధి మార్చి 23 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మాజీ ఎంపిటిసి మాదారం అనురాధ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ఈరోజు హైదరాబాద్ మల్కాజిగిరిలో జరిగిన తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ఐకాన్ అవార్డ్ పొందిన కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన కరణం కార్తీక్ రావు . పూల మాలలతో శాలువాలతో ఘనంగా సన్మానించిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ గౌడ్, సన్మానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సమాజ సేవా కార్యక్రమాలు చేయుటకు ఈ అవార్డ్ మరింత బాధ్యత ను పెంచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండ రెడ్డి విష్ణుమూర్తి, మాదారం పరంధాములు గౌడ్, దాన షాప్ నవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అప్పు గొడవ హత్యకు దారి

- కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సంఘటన
- కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు
- వివరాలు వెల్లడించిన కందుకూరు సిఐ, కె సీతారాం



మహేశ్వరం మార్చ్ 23 (నగరనిజం) :ఓ వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది కందుకూరు సిఐ కె సీతారాం తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని సరస్వతిగూడ గ్రామానికి చెందిన సుధాకర్ (34) అదే గ్రామానికి చెందిన శశికళకు అప్పు ఇచ్చాడు. తర్వాత డబ్బులు అవసరం ఉండి సరస్వతి గూడలో ఉన్న శశికళ ఇంటికి వెళ్లి తనకు డబ్బులు కావాలని అడుగగా మాట మాట పెరిగి గొడవ జరిగింది అక్కడే శశికళ తమ్ముళ్లు ఉండడంతో వారితోకూడ వాగ్వాదం చోటు చేసుకోవడంతో శశికళ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది తను కూడా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేద్దామనుకున్న సుధాకర్ తన తల్లితో పాటు టూ వీలర్ వాహనంపై కందుకూరుకు వెళుతుండడంతో మార్గమధ్యలో శశికళ తమ్ముళ్ళు స్కూటర్ తో సుధాకర్ వాహనాన్ని ఢీ కొట్టి కింద పడడంతో మాటువేసి ఉన్న వినయ్ శేఖర్ కలిసి సుధాకర్ ని కర్రలతో కొట్టి పక్కనే ఉన్న బండరాయితో ముఖంపై మోదడంతో తీవ్ర గాయాలయ్యాయి సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడిని తుక్కుగూడ ప్రైమ్ కేర్ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కందుకూరు ఎస్సై సైదులు తెలిపారు.


# సురగాని రాధమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భీరంరం హర్షవర్ధన్ రెడ్డి



కొల్లాపూర్ మార్చి 23 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) వీపనగండ్ల మండలం తూముకుంట గ్రామానికి చెందిన సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్ సతీమణి సుర గౌని రాధమ్మ నిన్న మృతి చెందారు. ఆదివారం వారి స్వగ్రామం తూముకుంటలో రాధమ్మ అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం కొల్లాపూర్ మండలం మాచినేని పల్లి గ్రామానికి చెందిన రాంచందర్ రావు నిన్న మరణించగా నేడు వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు , నాయకులు , అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు

# మహేశ్వరాన్ని ఫ్యూచర్ సిటీలో కలిపెందుకు ప్రయత్నిస్తాం

- ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేసిన జేఏసీ నాయకులు



మహేశ్వరం మార్చ్ 23 (నగరనిజం) :మహేశ్వరం మండలాన్ని ఫ్యూచర్ సిటీలో కలపాలని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మహేశ్వరం జేఏసీ కమిటీ చైర్మన్ వత్తుల రఘుపతి కమిటీ సభ్యులతో కలిసి వినపత్రాన్ని అందజేశారు. ఆదివారం మినిస్టర్ క్వార్టర్స్ లో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి జేఏసీ నాయకులతో కలిసి మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మహేశ్వరం ఉండాలని ఫ్యూచర్ సిటీలో కలిపేందుకు ప్రయత్నిస్తామని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చినట్లు జేఏసి నాయకులు తెలిపారు. గతంలోనూ కేఎల్ఆర్ కందుకూరు మహేశ్వరం మండలాలను ఫ్యూచర్ సిటీలో కలపాలని కోరినట్లు మంత్రి శ్రీధర్ బాబు గుర్తు చేశారని జేఏసీ నాయకులు తెలిపారు. ఫ్యూచర్ సిటీలో మహేశ్వరం మండలాన్ని పూర్తిగా కలిపి మహేశ్వరం మండల ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని వారు మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నాటి మనోహర్ కాకి ఈశ్వర్ హనుమగల్ల చంద్రయ్య, కర్రొల చంద్రయ్య దత్తు నాయక్, మల్లేష్ యాదవ్, స్వర్ణగంటి సుభాష్, ఎద్మ మోహన్ రెడ్డి యాదీష్,మద్ది కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ రాజ్ గురు, సుఖదేవ్ త్యాగాలను స్మరించుకుందాం



ఎమ్మిగనూరు మార్చ్ 23 /నగరనిజం: జాతీయ స్వాతంత్రోద్యమ యువ విప్లవ కెరటలకు 94వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు – కార్యాలయం లో భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ జిల్లా కార్యదర్శి యేసేపురాష్ట్ర కార్యదర్శి నర్సన్న జిల్లా కార్యదర్శి హనీఫ్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దోపిడీ, పీడన లేని సమాజం కోసం ఉరికంబం ఎక్కిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు 94వ వర్ధంతి సంధర్భంగా నివాళులర్పించారు.విప్లవ యువ కెరటాలు షాహిద్ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల ఆశయ సాధనకై పోరాడాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం దేశం కోసం ప్రాణాలు అర్పించిన షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లు మరణించి మార్చి 23కి 94 సంవత్సరాలు అయినా వారి అమరత్వాన్ని, పోరాట స్ఫూర్తిని నేటి యువత , విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర పిలుపు మేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన జాతీయ విద్యా విధానం రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా ఉందని, తక్షణమే నిలిపివేయాలని, డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం ఎన్నికల్లో మాత్రమే అందరికి ఉచిత నాణ్యమైనవిద్య , యువతకు ఉపాధి కల్పిస్తామని బూటకపు హామీలు ఇచ్చి నేడు వాటిని విస్మరించారని విద్యార్థులు, యువత అవగాహన చేసుకోవాలని తెలిపారు. సామ్రాజ్యవాద పెట్టుబడిదారి మార్కెట్ల పెత్తనం కోసం సాగుతున్న దురాక్రమణ యుద్ధంగా చూడాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా యువతను నడి రోడ్డున పడవేసి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టడానికి భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్ ల ఆశయ స్ఫూర్తితో యువత ముందుండి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు నీలాకంఠ. నాయకులు కృష్ణ. చిన్నారాజు. రైతు కూలి సంఘం నాయకులు శంషాన్. జయన్న. తిక్కన్న. కులుమల హనుమంతు. రాజు. అంబరీష్. సురేష్. తదితరులు పాలుగోన్నారు

# ఘనంగా భగత్ సింగ్ 94 వ వర్ధంతి

- ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) రాష్ట్ర కన్వీనర్ పల్లి సురేష్ అధ్యక్షతన రఘుదేవపురం లో జరిగిన కార్యక్రమం.
- కొవ్వొత్తులతో ఘన నివాళి.

**రాజమండ్రి ,మార్చ్ 23(నగరనిజం):** భరతదేశ విముక్తి కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరవీరుడు షహీద్ భగత్ సింగ్ 94 వర్ధంతి ని పురస్కరించుకుని రాజు గురు, సుఖదేవ్ ల సంస్మరణ కార్యక్రమాన్ని ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఆధ్వర్యంలో ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు. 2025, మార్చి-23 న రాజమండ్రి, సీతానగరం, రఘుదేవపురంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి చిట్టిబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిహెచ్ హరిబాబు, ప్రగతిశీల మహిళా సంఘం (పీఓడబ్ల్యూ-(విముక్తి)) రెండు తెలుగు రాష్ట్రాల నాయకురాలు పి.సునీత, ఐ.ఎఫ్.టి.యు. జాతీయ కార్యదర్శి షేక్ షావలి మరియు పివైఎల్ గద్దె విజయ్ పాల్గొని ప్రసంగించారు. నూనూగు మీసాల లేత వయస్సులో దేశం కోసం తమను తాము ఆత్మ బలిదానం చేసుకున్న విప్లవ వీర కిషోరుల త్యాగాలను నేటి విద్యార్థి, యువకులు అలవర్చుకొని, మరో స్వతంత్ర పోరాటానికి సిద్దపడాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గడగడలాడించి, దేశ ప్రజాల విముక్తితో పాటు విదేశీ బానిస సంకెళ్ళను తెటంచడానికి గదర్ పార్టీని ఏర్పాటు చేసి, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. దేశ సంపూర్ణ విముక్తి కోసం పోరాడుతున్న క్రమంలో పార్లమెంట్ సమావేశాల్లో కుట్ర జరుగుతుందని తెలుసుకొనన్న భగత్ సింగ్, బటు కేశవదత్తుతో కలిసి ప్రాణహాని తలపెట్టని పొగబాంబును విసిరి బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన గొప్ప పోరాట యోదులని కొనియాడారు. యావత్తు దేశ ప్రజానీకానికి తెలియచెప్పేందుకే ఇలాంటి సాహసోపేతమైన చర్యకు పాల్పపడ్డారని అన్నారు. విప్లవ వీరులు షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లపై తెల్లదొరలు తమ కుట్రలతో తప్పుడు కేసులకు గురిచేసి, ఉరిశిక్ష లతో వారి ప్రాణాలను తీశారని గుర్తుచేశారు. ఒక తెల్లోడువెళ్ళిపోయి, మరో నల్లవాడు అధికారం చేపట్టినప్పటికి ఈ దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు కాదని గొంతెత్తి నినదించారని అన్నారు. జెండాలు మారాయి, టోపీలు మారాయి దోపిడీ మాత్రం యదావిదిగా కొనసాగుతున్నదని అన్నారు. దేశ సంపదలు ఈ దేశ ప్రజలకే చెందాలని, విదేశీ వస్తువులను తిరస్కరించి, ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనను తరిమికొట్టాలని పిలుపునిస్తూ దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని రాజీలేని పోరాటాలు చేసిన భగత్ సింగ్ స్ఫూర్తిని ప్రతిఒక్కరు అందుకోవాలని కోరారు. వారి త్యాగాలను, ఆశయాలను, లక్ష్యాలను మరింత ముందుకు తుసుకెళ్ళేందుకు పాటుపడుదామని ప్రతిన బూనారు. కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు విదేశీ, స్వదేశీ బడా కార్పొరేట్ కంపెనీల దోపిడీ కోసం మధ్య భారతదేశంలో ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను ఎదురు కాల్పులల్లో చంపడం లాంటి దుర్మార్గమైన చర్యలు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. బ్రాహ్మిణీయ మతతత్వ ఉన్మాద భావజాలతో బిజెపి హిందుత్వ శక్తులు చేపడుతున్న విద్వేష రాజకీయ చర్యలను బలంగా తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. కులం, మతం, ప్రాంతీయ తత్వాలతో దేశ ప్రజలలో విష సంస్కృతిని పెంచి, రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. భగత్ సింగ్ 94 వ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా అమరులు షహీద్ భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవులు చూపిన దారిలో పౌర ప్రజాస్వామిక హక్కులకోసం, ఆపరేషన్ కగార్ ను వెంటనే ఎత్తివేయాలని, శాంతియుత వాతావరణం నెలకొల్పేలా తగిన చర్యలు కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సంఘటితంగా పోరాడాల్సిన అవసరం నేడు సామాజిక బాధ్యత కలిగిన ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు. బడా భూర్జువా, భూస్వామ్య, సామ్రాజ్యవాద విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడుదామని నినదిస్తూ సభ అనంతరం కొవ్వొత్తులతో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లకు ఘన నివాళులు అర్పించారు.

# ప్రపంచ సుందరి పోటీలను వ్యతిరేకిద్దాం!

- రౌండ్ టేబుల్ సమావేశం లో వక్తల ఉద్ఘాటన
- రద్దు చేసే దాకా పోరాడుదాం
- ప్రగతిశీల మహిళా సంఘం నాయకుల డిమాండ్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 23 నగర నిజం : ప్రగతిశీల మహిళా సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ఆధ్వర్యంలో 72వ ప్రపంచ సుందరి అందాల పోటీలను వ్యతిరేకిస్తూ సుందరయ్య విజ్ఞాన కేంద్రం, షోయబ్ హాల్ లో, మార్చి 23 ఉదయం రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా పి ఓ డబ్ల్యు జాతీయ నాయకురాలు వి. సంధ్య మాట్లాడుతూ 'మిస్ వరల్డ్ ' ప్రపంచ సుందరి పోటీలను తెలంగాణ రాష్ట్రం, హైదరాబాదులో మే నెలలో జరపనున్నట్లు మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ నిర్వాహకులు ప్రకటించారు .మే 7 న ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం మే 31న గ్రాండ్ ఫినాలేతో ముగుస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో ఈ వేడుకలు జరగడం సంతోషదాయకమని తెలంగాణ కళా సంస్కృతులు ప్రపంచానికి తెలియడానికి ఇది ఒక అవకాశమని మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లీ, తెలంగాణ ప్రభుత్వ పర్యాటక, సాంస్కృతిక వారసత్వ, యువ వ్యవహారాల శాఖ ముఖ్య కార్యదర్శి స్మిత సబర్వాల్ తో కలిసి ప్రకటించడాన్ని మహిళలందరూ వ్యతిరేకించాలని, పోటీలు జరగకుండా అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.గతంలో 1996 లో బెంగళూరులో ,2024 లో ముంబై లో ప్రపంచ సుందరి పోటీలను నిర్వహించారు. భారత్లో ఈ పోటీలు జరగడం ఇది మూడోసారి. హైదరాబాదుకు ఉన్న చారిత్రక నేపథ్యం వల్లనే ఈ పోటీలకు వెదికగా ఎంపిక చేసినట్లు చెప్తున్నారు . ఇది తెలంగాణ పర్యాటక రంగానికి గొప్ప అవకాశమని తెలంగాణ ఆహారం ,ఆతిథ్యం ,పర్యాటకం, చేనేత వస్త్రాలు పెట్టుబడులు ఇలా అన్ని రంగాలలో తెలంగాణ అభివృద్ధికి ఈ వేడుక ఒక అవకాశం అని స్మిత సబర్వాల్ చెప్పడం మహిళకు అవమానకరమని జాతీయ నాయకులు జి. ఝాన్సీ అన్నారు. తెలంగాణ ప్రతిష్టను ఇనుమడింప చేయడానికి అనేక మార్గాలు ఉండగా మహిళలకు అవమానకరమైన అందాల పోటీలను ఎంచుకోడం సిగ్గుచేటని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మంగ అన్నారు. స్త్రీల శరీరాలను ప్రదర్శన వస్తువుగా మార్చి సామ్రాజ్యవాద మార్కెట్ కు ప్రయోజనాలు చేకూర్చే ఈ పోటీలకు హైదరాబాదు వేదిక కావడం అందరూ వ్యతిరేకించవల్సిన విషయం అని రాష్ట్ర అధ్యక్షులు జి. అనసూయ అన్నారు. అనంతరం ఈ సమావేశంలో ఐద్వా అధ్యక్షులు అరుణ జ్యోతి, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి, రచయిత్రులు కమల, బండారు విజయ, చైతన్య మహిళా సంఘం నాయకులు జయ, శ్రీదేవి తదితర మహిళా సంఘాల నేతలు పాల్గొని పోటీలను నిలిపివేసేంత వరకు ఉద్యమిద్దాం అని పిలుపునిచ్చారు.ఇంకా, ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులు శాంత, యశోద, , శివాని, వర్షా భార్గవి, అంబిక, ఇష్ట అనురాధ, జర్నలిస్టు సజయ, వసుంధర తదితరులు మాట్లాడుతూ పోటీలను అడ్డుకుందామని, అందుకోసం ఐక్య ఉద్యమాన్ని నిర్మించాలనీ తెలియజేశారు. చివరగా, విద్యార్థి, యువజన, సాంస్కృతిక సంఘాలతో, కలిసివచ్చే అన్ని ప్రజాసంఘాలతో "మిస్ వరల్డ్ అందాల పోటీల వ్యతిరేక వేదిక" ను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలని సమావేశంలో తీర్మానించారు. తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు విరుద్ధంగా మహిళల ఆత్మగౌరావాన్ని దెబ్బతీసేరకంగా తెలంగాణ ప్రాంతంలో నిర్వహిస్తున్న ఈ పోటీలను ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా అడ్డుకుంటామని ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంఘాల నాయకులు ధృడంగా ప్రకటించారు.

# జాతీయ స్థాయి క్రీడల్లో షాద్నగర్ మేధా స్కూల్ విద్యార్థులు



**షాద్ నగర్ ప్రతినిధి మార్చ్ 23 నగర నిజం: మేధాహైస్కూల్ విద్యార్థులు గుంటి ప్రవస్థి 8వ తరగతి, ఆంగోత్ ఇంద్రజ 7వ తరగతి. రాష్ట్రస్థాయిలో చౌక్ బాల్ క్రీడలలో రాణించి, ఈ నెల 20 నుండి 23 వరకు సాయినగర్, షిర్డి మహారాష్ట్రలో నిర్వహిస్తున్న 14వ జాతీయ చౌక్ బాల్ జాతీయ స్థాయి సబ్-జూనియర్ కి ఎంపికయ్యారు. పాఠశాల డైరెక్టర్స్ జగన్మోహన్ రెడ్డి గారు,సుజాత గారు, ప్రిన్సిపాల్ రమణ రెడ్డి గారు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ శ్రీదేవి గారు విద్యార్థులను అభినందించి, జాతీయ స్థాయిలో విజయం సాధించాలని ఆశించారు. బాలికలను క్రీడల పట్ల ఆసక్తిని కలిగించి, ప్రోత్సహించిన తల్లిదండ్రులను, వ్యాయామ ఉపాధ్యాయులు సేవ్యా నాయక్, శివకుమార్, సుభాష్ లను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.**

# తాండూర్ నియోజకవర్గ ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశం

- ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు పని చేయాలి
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 23::::వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని ఎస్వీర్ గార్డెన్స్ లో నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమంపై సభను ఉద్దేశించి మాట్లాడారు. తదనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..రాష్ట్రంలో అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నదే ముఖ్యమంత్రి గారి లక్ష్యం. ప్రతి పేదోడి సొంతింటి కళ నెరవేరే సమయం ఇది. దీనిలో భాగంగానే ముఖ్యమంత్రి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.మన తాండూరు అసెంబ్లీ పరిధిలో కూడా మండలానికి ఒక గ్రామం పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభించడం జరిగింది.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు విషయంలో ఎలాంటి పైరవీలకు తావు లేకుండా నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు సమిష్టి నిర్ణయాలు తీసుకొని అర్హులను ఎంపిక చేయాల్సి ఉంటుంది.ప్రజల కోసం పని చేస్తూ పార్టీ బలోపేతానికి కూడా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, నాయకులు కృషి చేయాలి.ప్రభుత్వం చేసే సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పై గ్రామాలలో చర్చించి, వాస్తవాలు జనాలకు చేరవేసే బాధ్యత ఇందిరమ్మ కమిటీ సభ్యులదే.దేశంలో ఏ రాష్ట్రంలో చేయని అభివృద్ధి కార్యక్రమాలు మన రాష్ట్రంలో మన ప్రజా ప్రభుత్వం చేస్తుంది. కావున రైతులను, విద్యార్థులను, నిరుద్యోగులను, మహిళలను, ఉద్యోగస్తులను ఇలా అన్ని వర్గాల సంక్షేమంకై ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు.ఓవైపు ఆర్థిక భారం ఉన్న, దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదే...!గత ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ గాడితప్పి, పాలన చిన్నాభిన్నమైఏ వర్గాన్ని సంతృప్తి పర్చలేదు. మన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కులాల వారిగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, వాటికి బడ్జెట్లో నిధులు కూడా కేటాయించడం జరిగింది. గత ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లన్ నిధులు పూర్తిగా దుర్వినియోగం చేయడం జరిగింది, మనం అధికారంలోకి వచ్చిన వెంబడే ఎస్సీ, ఎస్టీసబ్ప్లాన్ పకడ్బందిగా అమలు చేసి చూపుతున్న మన్నారు .ప్రజా ప్రభుత్వంలో స్వయం సహాయక సంఘాలకు పూర్వ వైభవం వచ్చింది. బ్యాంకు లింకేజీ, శ్రీనిధి ద్వారా స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను కోటీశ్వరులను చేసే విధంగా మన ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.మహిళలు కేవలం ఉచిత బస్సులో ప్రయాణించడమే కాదు, మహిళలే బస్సులు నడిపే విధంగా వారికి రుణాలు ఇచ్చి బస్సులు కొనుగోలు చేయించిన ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం. అలాగే రూ.500 కు సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ఇచ్చి కట్టెల పొయ్యికి బై బై చెప్పేట్లు చేసింది మన ప్రజా ప్రభుత్వం.జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు అమలైతేనే దేశంలో సామాజిక న్యాయం జరుగుతుందని రాహుల్ గాంధీ భావిస్తున్నారు. ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారమే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం సంవత్సర కాలంలోనే కులగణన పూర్తి చేయడం జరిగింది. బీసీలు అంటే వెనుకబడిన వర్గాలు కాదు వెన్నుముక వర్గాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. లకు 42% రిజర్వేషన్లు, వర్గీకరణ ద్వారా అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం జరగబోతుందని ఈ సందర్భంగా వివరించారు .గత ప్రభుత్వంలో నిరుద్యోగులు ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం ధర్నాలు చేసేవారు, కానీ మన ప్రభుత్వంలో నోటిఫికేషన్లు వచ్చాక ప్రిపరేషన్ కు సమయం ఇవ్వాల్సిందిగా ధర్నాలు చేస్తున్నారంటే నిరుద్యోగులపై మన ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థం అవుతుంది.వచ్చిన ఏడాదిలోనే రాష్ట్రంలో ఉన్న 55 వేల మంది పైగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి వారి కుటుంబాలలో సంతోషాన్ని నింపిన ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది రేవంత్ రెడ్డినే.ముఖ్యంగా మన తాండూర్ అభివృద్ధి విషయానికి వస్తే అన్ని మండల కేంద్రాల నుంచి నియోజవర్గ హెడ్ క్వార్టర్స్ కు నాలుగు లైన్ల రహదారులు మంజూరు చేయడం జరిగింది.నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి, తండాకు రహదారుల నిర్మాణం రానున్న రెండు సంవత్సరాలలో పూర్తిస్థాయిలో జరగబోతుంది. వచ్చే రెండేళ్లలో తాండూర్ లో రహదారుల సమస్య ఉండదు.గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామాలలో సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి అధిక మొత్తంలో నిధులు తెచ్చి,నాణ్యమైన పనులు చేసే విధంగా అధికారులను నాయకులను ప్రోత్సహించడంజరుగుతుందన్నారు.ఈ ప్రాంతం బాగుపడాలంటే ఇక్కడ విద్యావ్యవస్థ అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో తాండూర్ నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం మరోసారి గుర్తు చేసుకోక తప్పదు .తాండూర్ లో ఏ చిన్నపాటి వర్షం పడిన సముద్రాన్ని తలపిస్తుంది. భవిష్యత్తులో ఇలా జరగకూడదనే ఉద్దేశంతో గొల్లచెరువు, చిలుక వాగు ప్రక్షాళన పనులు ప్రారంభమయ్యాయి.అతి త్వరలో తాండూర్ మున్సిపల్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, కాగ్న నది నుండి మంచి నీటి సరఫరా కూడా చేపట్టబోతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో గల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మొదలైన కట్టు కసారం మట్టి అక్రమ రవాణా

- ఈసారి ఆంధ్రకు తరలిస్తున్న మట్టి
- మైనింగ్ శాఖ పరిధి పెద్దదట. సిబ్బంది లేర ట
- గుట్టల గుల్ల చేసిన కోట్లు దండుకున్న పట్టించుకోని మైనింగ్ అధికారులు
- కనీసం ఫోన్ లైన్లో కూడా అందుబాటులోకి రాని వైనం
- అంతా తెలిసే జరుగుతోందా.





ఖమ్మం : మార్చి 23, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండల పరిధిలోని కట్టు కాసారం గుట్టల్లో అక్రమ మట్టి మాఫియా కేటుగాళ్లు ఆదివారం అదునుగా భావించి ఓ చిరు ఉద్యోగికి ఇంటి అవసరానికి మట్టి అవసరమైందని అదునుగా తీసుకొని రెచ్చిపోయిన సంబంధిత మైనింగ్ అధికారుల్లో చలనం లేకపోవడం విశేషం. ప్రతిసారి పంచాయతీరాజ్ రెవెన్యూ ఇతర విభాగాలపై నేపాన్ని నెట్టి వేస్తూ మైనింగ్ శాఖ జిల్లా వ్యాప్తంగా ఉదాసీనంగా వ్యవహరిస్తూ అంతా తెలిసే జరిగేటట్లుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి మీడియా ప్రతినిధులు మైనింగ్ శాఖ ఏడిని సంప్రదించే ప్రయత్నం చేయగా సిబ్బంది కొరత జిల్లా మొత్తం చూసుకోవాలి అనుమతులు ఉన్నాయో లేవో విచారణ చేసి పరిశీలిస్తాం చర్యలు తీసుకుంటాం అంటూ పుణ్యకాలం గడుపుతున్న నేపథ్యం పలు విమర్శలకు ఆరోపణలకు ఊతం తమిచ్చినట్లు పలువురు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. స్తంభాలకు స్తంభాల లోతులో ఎటువంటి అనుమతులు లేకుండా ఆంధ్ర ప్రాంతానికి తరలిస్తూ లక్షల కాజేస్తున్న ప్రభుత్వ గుట్టలు గుల్ల చేస్తున్న సంబంధిత అధికారుల్లో చలనం లేకపోవడం సంచలనం కలిగిస్తోంది. గత ప్రభుత్వ హయం నుండి ప్రజా ప్రభుత్వంలో కూడా విచ్చలవిడిగా అక్రమ మట్టి రవాణా జరుగుతూ లక్షల రూపాయలు అక్రమార్కులు సంపాదిస్తున్న గాని పట్టించుకున్న నాధులు కరువయ్యారు. ఓ చిరు ఉద్యోగికి మట్టి అవసరమని అదును చూసి ఆదివారం పూట సాయంత్రం 6 గంటలకు ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓ వెంచర్కు దర్జాగా మట్టిని రవాణా చేస్తూ తమ ఉనికిని చాటుకుంటున్నట్లు స్థానికులు గుసగుసలాడుతున్నారు ఇటీవల జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులు కట్టుకాసారం డంపింగ్ యార్డ్ వద్ద ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి అక్రమ రవాణాపై ప్రజావాణి దినపత్రికలో వరుస కథనాలు వెలువడిన నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మండల తహసీల్దార్ స్పష్టమైన ఆదేశాలు హెచ్చరికలు జారీ చేసి న నేపథ్యంలో కొంతకాలం విరామం పాటించిన మట్టి మాఫియా కేటుగాళు శనివారం నుండి మట్టి రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. మట్టి గుట్టల దగ్గర ట్రాక్టర్లు గాని జెసిబి గానీ కనపడితే కేసులు నమోదు చేస్తామని స్థానిక తాసిల్దార్ జె మాణిక్యాలరావు హెచ్చరించిన తోక ముడిచిన మట్టి వ్యాపారులు శని ఆదివారాలలో తమ ఉనికిని చాటుకుంటూ మట్టి రవాణా దర్జాగా కొనసాగించడం వెనుక మైనింగ్ శాఖ అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నట్లు ఆరోపణలు విమర్శలు వినిపిస్తున్నాయి ఇప్పటికైనా సంబంధిత జిల్లా స్థాయి అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలని పరిసర గ్రామాల ప్రజలు మండల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## రంగాపూర్, చలివేంద్ర గూడెం గ్రామాలలో 25 లక్షల నిధులతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్,



షాద్నగర్ ప్రతినిధి మార్చి 23 నగరనిజం నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవపేట్ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకుల జ్ఞానేశ్వర్ ఆధ్వర్యంలో, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఈర్ల పల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజగోపాల్, హాజరై చలివేంద్ర గూడెం గ్రామంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ 25 లక్షల నిధులతో సిసి రోడ్ పనులకు పనులకు ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ సింగిల్ విండో చైర్మన్ తోట రాజగోపాల్, కలిసి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నరసింహ యాదవ్, జే సుదర్శన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, నందిగామ మాజీ సింగిల్ విండో చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మంజుల తులసి రామ్ నాయక్, మాజీ సర్పంచులు ఏనుగొండ రమేష్ గౌడ్, జేటావత్ రాజు నాయక్, కావలి కృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ రూప్ సింగ్, మాజీ ఉపసర్పంచులు తోట మహేందర్, జింకల సుజాత చంద్రశేఖర్, నందిగామ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీను నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నవపేట్ శ్రీనివాస్ గౌడ్, కల్వకుల్ శేఖర్ గౌడ్, కల్వకోల్ సుదర్శన్ గౌడ్, కల్వకోల్ హనుమంతు గౌడ్, నాగుల మల్లేష్, తోట మైపాల్, జింకల జంగయ్య యాదవ్, రాజు, రామస్వామి నందు, కే పాండు, జంగయ్య, జటావత్ లక్ష్మణ్ నాయక్, జింకల నాగేష్, అజయ్ గౌడ్, సుక్య నాయక్, కేశవులు, రామారావు గౌడ్, దేవేందర్, నవపేట్ వెంకటేష్, టి రమేష్, ఎన్ లింగం, టి శేఖర్, రమేష్ గౌడ్, ఆంజనేయులు, ప్రవీణ్, శ్రీకాంత్, జంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న అయ్యప్ప విగ్రహ పున ప్రతిష్ట ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికిన అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులు



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 23 నగర నిజం నందిగామ మండల కేంద్రంలో ఈనెల 26 వ తేదీన నిర్వహిస్తున్న అయ్యప్ప స్వామి విగ్రహ పున: ప్రతిష్ట వేడుకలకు రమ్మని గురువారం నందిగామ అయ్యప్ప భక్త సమాజం గురు స్వామి శ్రీ గిరీష్ నాయర్ నేతృత్వంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ గారిని కలిసి ప్రత్యేక ఆహ్వానం పలికారు. ఆహ్వానం పలికిన వారిలో గురు స్వామి బి లక్ష్మయ్య యాదవ్, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు జిల్లెల్ల బాల్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ అధ్యక్షులు చెక్కల ఎల్లయ్య, మాజీ సర్పంచులు జిల్లెల్ల వెంకటరెడ్డి, కొమ్ము కృష్ణ, వంకాయల రామన్న, పట్వారి శ్రవణ్,ఆలయ కమిటీ సభ్యులు దేపల్లె కుమార్ గౌడ్, దేపల్లె అశోక్ గౌడ్, బి సుదర్శన్ గౌడ్, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, నాగరాజు,శ్రీకాంత్ గౌడ్, మేకొండ కుమార్ గౌడ్, సుక్య నాయక్, జాంగారి రాములు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే లో రాణించిన జడ్పిహెచ్ఎస్ సిద్ధాపూర్ విద్యార్థులు



షాద్నగర్ ప్రతినిధి మార్చి 23 నగర నిజం జిల్లేడు చౌదరిగుడ మండలంలో జరిగిన జిల్లా స్థాయి కరాటే టోర్నమెంట్లో కొత్తూరు మండలం సిద్ధాపూర్ గ్రామం జడ్పీహెచ్ఎస్ స్కూల్ కు చెందిన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను కనబరిచారు. గెలుపొందిన విద్యార్థులలో మీనా మరియు భార్గవి మొదటి స్థానం ముస్కాన్ మరియు సబితా ద్వితీయ స్థానంలో గెలుపొందడం జరిగింది. గెలుపొందిన విద్యార్థులకు సీనియర్ కరాటే మాస్టర్ సాయినాథ్ యాదవ్ మరియు నరేందర్ నాయక్ బహుమతులను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ పీరు నాయక్ వినయ్ బాలరాజ్ లింగం తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ మత సామరస్యానికి ప్రతీక...!

- ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు
- రంజాన్ పండుగ ను భక్తి శ్రద్ధలతో ప్రశాతంగ జరుపుకోవాలి
- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





నగర నిజం తాండూరు ప్రతినిధి మార్చ్ 23:పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందు మతసామరస్యతను చాటుతుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని క్లాసిక్ గార్డెన్ లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు ఫలహారాలు అందించి ఉపవాస దీక్షలను విరమింపజేశారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సబ్ కలెక్టర్ తో పాటు ముస్లిం పెద్దలకు పండ్లు తినిపించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు ఆత్మీయతను చాటుతాయన్నారు. అదేవిధంగా మతసామస్యతకు ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ మాసం అనంతరం ముస్లిం సోదరులు పండగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా జరుపుకొ వాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఉత్తమ్ చంద్. మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, అజయ్ ప్రసాద్, మైనార్టీ నాయకులు అబ్దుల్ హాది, మసూద్, మాజీ వైస్ చైర్మన్ సాజిద్ అలీ, పలువురు ముస్లిం పెద్దలు, మైనార్టీ యువకులు తదితరులు పాల్గొన్నారు

## ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన వారికి వెంటనే ప్రొసీడింగ్ లు ఇవ్వాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



మెదక్ బ్యూరో::సంగారెడ్డి జిల్లా. జిల్లాలోని రెవిన్యూ,మున్సిపల్ పంచాయతీరాజ్ అధికారులతో కలెక్టర్ టెలికాన్ఫిరెన్స్. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎల్ఆర్ఎస్ రుసుము రాయితీ పథకం కింద డబ్బులు చెల్లించిన వారికి వెంటనే ప్రొసీడింగులు అందజేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు జిల్లాలోని రెవిన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుండి టెలికాన్ఫిరెన్స్ ద్వారా జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు ఎంపీలు పంచాయతీ కార్యదర్శులతో మాట్లాడారు. జిల్లాలో ఇప్పటివరకు ఎల్ఆర్ఎస్ కు రుసుము చెల్లించిన దరఖాసుదారులకు వెంటనే ప్రొసీడింగ్లు అందజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులకు ప్రభుత్వం ఈ నెల 31 వరకు అవకాశం కల్పించిన 25% రాయితీపై అవగాహన కల్పించి 100% దరఖాసుదారులు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులకు సూచించారు ఇందుకోసం వివిధ ప్రచారం మాధ్యమాలను విరివిగా వినియోగించుకోవాలని ఆటోల ద్వారా, మైక్ ల ద్వారా ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్లు ఎంపీ ఓ లు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు మున్సిపల్ బిల్ కలెక్టర్లు రెవిన్యూ ఇన్స్పెక్టర్లతో ప్రతిరోజు సమీక్ష నిర్వహించి రోజు వారు టార్గెట్లను నిర్ణీత గడువులోగా చేరుకునేలా చర్యలు చేపట్టాలని రోజువారి పురోగతిని జిల్లా స్థాయి ఉన్నతాధికారులకు వెంటవెంటనే తెలియజేయాలని సూచించారు. ఈ టెలికాన్ఫిరెన్స్ లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మెదక్- రామాయంపేట బస్టాండ్స్ ఆధునీకరణ పై పటిష్ట చర్యలు కలెక్టర్

- జిల్లాలో మహాలక్ష్మి పథకం సమర్థవంతంగా అమలుపై మహిళల నుండి సానుకూల స్పందన కలెక్టర్
- ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ రామాయంపేట- మెదక్ బస్టాండ్స్ పరిశీలన
- మెదక్ టు రామాయంపేట సైకిల్ పై కలెక్టర్ పర్యటన
- స్వయంగా టికెట్ కొనుగోలు చేసి రామాయంపేట టు మెదక్ బస్సులోలిప్రయాణించి మహాలక్ష్మి పథకం అమలు తీరు మహిళలని అడిగి తెలుసుకున్న కలెక్టర్ దంపతులు
- సింపుల్ సిటీకి మారుపేరు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో: నగర నిజం, మార్చి-23 ,2025రామాయంపేట మెదక్ బస్టాండ్స్ ఆధునీకరణ పై పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు.ఆదివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ నుండి రామాయంపేట బస్టాండ్ వరకు సైకిల్ పై వెళ్లి రామయంపేట బస్టాండ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడి నుండి తిరుగు ప్రయాణంలో ఆర్టీసీ బస్సులో మెదక్ చేరుకున్నారు.. రామాయంపేట బస్టాండ్ లో త్రాగునీరు, ప్రయాణికులు సేదతీరు బస్టాండ్ లో ఉన్న బెంచీలు, ఇతర వసతులను పరిశీలించారు. శుభ్రత కు సంబంధించి ఆర్టీసీ డిఎంకు పలు సూచన చేశారు. అనంతరం రామాయంపేట టు మెదక్ ఆర్టీసీ బస్సులో కలెక్టర్ దంపతులు ప్రయాణిస్తూ మహాలక్ష్మి పథకం గురించి మహిళలను అడిగి ఆరా తీశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గ అభివృద్ధిపై శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు గారి అహర్నిశలు కృషి చేస్తున్నారని వారి సహకారంతో ఆర్టీసీ బస్టాండ్లను ఆధునికరించి బస్టాండ్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఉద్దేశంతో ముందుకు పోతున్నామని చెప్పారు అందులో భాగంగానే మెదక్,రామాయంపేట బస్టాండ్ ను సందర్శించడం జరిగిందన్నారు.. మహిళా సాధికారతి లక్ష్యంగా మహిళలకు ఆర్టీసీ మహాలక్ష్మి పథకం సత్ఫలితాలు దిశగా ముందుకు పోతుందని , సరిపడా బస్సులు ప్రయాణికులు కేటాయించి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు మహిళా శక్తి ద్వారా మహిళా సంఘాలకే స్వయంగా బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకి తిప్పిన ఎడల వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహదం చేసిన వాళ్ళవుతామని చెప్పారు. బస్టాండ్ లో తాగునీరు, పరిశుభ్రత , ప్రయాణికులకు సౌకర్యాలు బాగుగ ఉన్నాయని చెప్పారు. ఇంకా మెరుగైన సౌకర్యాలపై దృష్టి సారిస్తామని అన్నారు. మెదక్ బస్టాండ్ లో ఎక్స్ట్రా ప్లాట్ఫామ్స్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు, నూతన బస్సులు మెదక్ జిల్లాకు మంజూరయ్యే విధంగా నివేదికలు పంపించామని చెప్పారు. ప్రభుత్వం ఆర్టీసీ అభివృద్ధి చేసే దిశగా సానుకూల ధోరణితో వ్యవహరిస్తుందని వివరించారు. మహిళా ప్రయాణికులకు ఎక్కువ బస్సులు కేటాయించి వారి ప్రయాణానికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మహాలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిఎం సురేఖ సంబంధిత ఆర్టీసీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి వృధాగా పోతున్న త్రాగునీరు



**మెదక్ బ్యూరో /నగర నిజంమిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి వృధాగా పోతున్న త్రాగునీరు మెదక్ జిల్లా మనోహర్ మండల పరిధిలో కొండాపూర్ గ్రామంలో ,పల్లె ప్రకృతి వనం పక్కన మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి వృధాగా పోతున్న త్రాగునీటి సమస్యని పట్టించుకునే నాధుడే లేడని పలువురు ఆరోపిస్తున్నారు గ్రామంలో త్రాగు నీటి సమస్యతో కొట్టు మిట్టాడుతున్న ప్రజలు మిషన్ భగీరథ సంబంధిత అధికారులు స్పందించి పగిలిన పైప్ లైన్ సమస్యను మరమ్మత్తులు చేపట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు**

## హుస్నాబాద్ తిరుమల గార్డెన్స్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ సిద్దిపేట ఆధ్వర్యంలో కాటమయ్యా రక్షక కవచములు (సేఫ్టీ కిట్స్) పంపిణీ కార్యక్రమం.

- ముఖ్య అతిథిగా హాజరైన రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



మెదక్ బ్యూరో/నగర నిజం: సిద్ధిపేట కాటమయ్య రక్షక కవచాలు ఎలా ఉపయోగించాలి అనే దానిపై వివరణ ఇచ్చిన శిక్షకులు హుస్నాబాద్ నియోజకవర్గంలో మొదటి దశలో 300 రెండవ దశలో 500 కిట్స్ పంపిణీ..గీతా కార్మికులకు కాటమయ్య రక్షక కిట్స్ పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ , సిద్ధిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, గీతా కార్పొరేషన్ ఎండి ఉదయ్ , హుస్నాబాద్ , కోహెడ ,సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లు తిరుపతి రెడ్డి , బోయిని నిర్మల ,సుధాకర్ తదితర అధికారులు , ముఖ్య నేతలు మంత్రి పొన్నం ప్రభాకర్గీతా కార్మికులు రేణుకా ఎల్లమ్మ ఆశీస్సులతో అందరూ బాగుండాలి..హుస్నాబాద్ లో గతంలో కాటమయ్య రక్షక కవచాలు పంపిణీ చేయడం జరిగిందిహుస్నాబాద్ లో ఈరోజు మరో 500 మందికి కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేస్తున్నాంమొదటి దశలో 10 వేలు,రెండవ దశలో 10 వేలు పంపిణీ జరుగుతుంది.మూడవ దశలో కూడా 10 వేలు పంపిణీ చేస్తాంశిక్షణ ఇచ్చిన తరువాతనే కాటమయ్య కిట్స్ పంపిణీ జరుగుతుంది.ఇది చాలా రిస్క్ ఉన్న వృత్తి..ఇది పెట్టుకొని తడిచెట్లు ఎక్కితే ప్రమాదం జరగదుజూన్ తరువాత తెలంగాణ లో 40 లక్షల తాటి ఈత మొక్కలు పెంపకం జరుగుతుందిప్రభుత్వం చెరువు కట్టలు స్థలాలు ఏర్పాటు చేస్తుంది బోర్లు సంక్షన్ చేస్తాం..మొక్కలు పెంచి పెరిగేలా చేయాలిఫారెస్ట్, ఎక్సైజ్ ,పంచాయతీ రాజ్ చెట్లు పెంచి పెరగడానికి నీళ్ళ పోయడానికి గీతా పారిశ్రామిక శాఖ తో సమన్వయం చేసుకోవాలిరాష్ట్ర వ్యాప్తంగా 40 లక్షల ఈత తాటి మొక్కలు పెంచడానికి మీరు అని సిద్ధం చేసుకోవాలిమంచి కల్లు దొరుకుతుంది అనేలా మీ దగ్గర ఉండాలికాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ జరుగుతుందిరాజీవ్ యువ వికాసం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వాళ్ళకి ఈ పథకం ప్రారంభమైంది50 వేల నుండి 5 లక్షల వరకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ఈ పథకం ఉపయోగపడుతుందిదీనిని సద్వినియోగం చేసుకోవాలిహైదారాబాద్ లో ఉన్న నీరాకేఫ్ టూరిజం నుండి గీతా పారిశ్రామిక కార్పొరేషన్ కి అప్పగించడం జరిగిందిమన గీతా కార్పొరేషన్ వారే దీనిని నడపనున్నారుకాటమయ్య రక్షక కవచాలు తాటి చెట్లు ఎక్కేవారు మాత్రమే తీసుకోవాలి.. దానిని వాడండి..ప్రమాదల నుండి రక్షణ పొందండిని తెలిపారు.

## జిల్లా అధ్యక్షులు రాజ్ బుపాల్ గౌడ్ సన్మానించిన నందిగామ మండల్ బిజెపి కార్యవర్గం సభ్యులు



**షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 23 నగర నిజం భారతీయ జనతా పార్టీ నందిగామ మండల అధ్యక్షులు వడ్ల అరవింద్ ఆధ్వర్యంలో నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షులు శ్రీ పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ గారిని మండల పార్టీ నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఏ నరసింహా గౌడ్, బంటారం వెంకటేష్ గౌడ్, అశోక్, మరికల్ ప్రశాంత్ గౌడ్, మంగలి మల్లేష్, ఆర్ ప్రభాకర్ గౌడ్, జట్ట సంజీవ, వివిధ గ్రామాల బూత్ కమిటీ అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.**

# ' ప్రపంచంలో శక్తివంతమైనది విద్య ఒక్కటే '

- పిల్లలు చదువుతోపాటు కళా,సాంస్కృతిక రంగాల్లో రాణించాలి
- లిటిల్ స్టార్స్ ప్లే స్కూల్ లో విలువలతో కూడిన విద్య
- తాజా మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి
- ఘనంగా లిటిల్ స్టార్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు
- చూపరులను ఆకట్టుకున్న చిన్నపిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు





ఇబ్రహీంపట్నం, మార్చి 23 ( నగరనిజం ) : ప్రపంచంలో శక్తివంతమైనది చదువు ఒకటేనని తాజా మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి అన్నారు. చిన్నపిల్లలు చదువుతో పాటు కళా,సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించాలన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపల్ 4వ వార్డులోని లిటిల్ స్టార్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తాజా మాజీ కౌన్సిలర్ వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... లిటిల్ స్టార్స్ ప్లే స్కూల్ లో కేవలం మార్కులు ఒక్కటే కాదని, చక్కటి క్రమశిక్షణ కూడా నేర్పుతారన్నారు. సమాజంలో మంచి చెడులను చిన్నప్పటినుంచే తెలిపే బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. పాఠశాల నుండి దేశానికి అవసరమయ్యే వ్యక్తులు తయారవుతారన్నారు. గురువులు గర్వపడే విధంగా చిన్నపిల్లలు ఎదగాలన్నారు. చిన్నపిల్లలు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలో పాల్గొనాలన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆస్తులు, అంతస్తులు మనిషి జీవితాన్ని నిర్దేశించలేవనీ, కేవలం చదువుతోనే మనిషి జీవితంలో వెలుగులు నిండుతాయని, తరగని ఆస్తి చదువు అన్నారు. చదువంటే కేవలం పుస్తక పరిజ్ఞానమే కాదు ఆటలు, క్రమశిక్షణ, మానవీయ, నైతిక విలువలు నేర్చుకోడమే అసలైన విద్య అన్నారు. పాఠశాల అనేది దేశ భవిష్యత్తును నిర్దేశించే స్థలం అన్నారు. చిన్నపిల్లలు టీవీలకు, స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. పిల్లలకు మంచి పౌష్ఠిక ఆహారంతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. పిల్లలపై నిరంతరం దృష్టి సారించాలన్నారు. చిన్నపిల్లలు ఇష్టపడి చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. గురువుల సూచనలు పాటిస్తూ, ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, దేశం గర్వపడే విధంగా పిల్లలు ఎదగాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్యను, విలువలతో కూడిన అభివృద్ధిని ప్రోత్సహిస్తూ ప్రతి అంశంలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యా విలువలను పాటిస్తున్న విద్యాసంస్థగా లిటిల్ స్టార్స్ ప్లే స్కూల్ ఉందని కొనియాడారూ. చిన్నపిల్లలను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని వారు అభినందించారు. అనంతరం లిటిల్ స్టార్స్ ప్లే స్కూల్ చైర్మన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... చిన్నపిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే మా స్కూల్ యొక్క లక్ష్యం అన్నారు. చిన్నపిల్లలను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు మంచి వారితో స్నేహం చేసేలా తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. మా స్కూల్లో ఉన్నతమైన విద్యతో పాటు చక్కిటి క్రమశిక్షణతో కూడిన ఆటపాటలు పిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. మంచి విద్యతోపాటు చక్కటి నడవడికను నేర్పుతున్నట్లు వివరించారు. అనంతరం పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం స్కూల్ యాజమాన్యం ముఖ్య అతిథిగా హాజరైన వడ్డేపల్లి విద్యా విజేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లిటిల్ స్టార్స్ ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ' చిన్నపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి '

- ప్రపంచంలో శక్తివంతమైనది విద్య ఒక్కటే
- చదువుతోపాటు కళా,సాంస్కృతిక రంగాల్లో రాణించాలి
- లిటిల్ బర్డ్స్ కిడ్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవంలో టీపీసీసీ సెక్రెటరీ కొత్తకుర్మ శివకుమార్
- లిటిల్ బర్డ్స్ కిడ్స్ స్కూల్ లో విలువలతో కూడిన విద్య
- చిన్నపిల్లలు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి
- మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ
- ఘనంగా లిటిల్ బర్డ్స్ కిడ్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవం
- చూపరులను ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు




ఇబ్రహీంపట్నం, మార్చి 23 ( నగరనిజం ) : ప్రపంచంలో శక్తివంతమైనది చదువు ఒకటేనని టీపీసీసీ సెక్రెటరీ కొత్తకుర్మ శివకుమార్ అన్నారు. చిన్నపిల్లలు చదువుతో పాటు కళా,సాంస్కృతిక రంగాల్లో కూడా రాణించాలన్నారు. తుర్కయంజాల్ మున్సిపల్ లిటిల్ బర్డ్స్ కిడ్స్ ప్లే స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు టీపీసీసీ సెక్రెటరీ కొత్తకుర్మ శివకుమార్, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మంగమ్మ, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూధన్ రెడ్డి, స్కూల్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రజలకు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సెక్రెటరీ కొత్తకుర్మ శివకుమార్ మాట్లాడుతూ... లిటిల్ బర్డ్స్ కిడ్స్ ప్లే స్కూల్ లో కేవలం మార్కులు ఒక్కటే కాదని, చక్కటి క్రమశిక్షణ కూడా నేర్పుతారన్నారు. సమాజంలో మంచి చెడులను చిన్నప్పటినుంచే తెలిపే బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. పాఠశాల నుండి దేశానికి అవసరమయ్యే వ్యక్తులు తయారవుతారన్నారు. గురువులు గర్వపడే విధంగా చిన్నపిల్లలు ఎదగాలన్నారు. చిన్నపిల్లలు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలో పాల్గొనాలన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆస్తులు, అంతస్తులు మనిషి జీవితాన్ని నిర్దేశించలేవనీ, కేవలం చదువుతోనే మనిషి జీవితంలో వెలుగులు నిండుతాయని, తరగని ఆస్తి చదువు అన్నారు. అనంతరం మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ మాట్లాడుతూ... చదువంటే కేవలం పుస్తక పరిజ్ఞానమే కాదు ఆటలు, క్రమశిక్షణ, మానవీయ, నైతిక విలువలు నేర్చుకోడమే అసలైన విద్య అన్నారు. పాఠశాల అనేది దేశ భవిష్యత్తును నిర్దేశించే స్థలం అన్నారు. చిన్నపిల్లలు టీవీలకు, స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. పిల్లలకు మంచి పౌష్ఠిక ఆహారంతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. పిల్లలపై నిరంతరం దృష్టి సారించాలన్నారు. చిన్నపిల్లలు ఇష్టపడి చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. గురువుల సూచనలు పాటిస్తూ, ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, దేశం గర్వపడే విధంగా పిల్లలు ఎదగాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్యను, విలువలతో కూడిన అభివృద్ధిని ప్రోత్సహిస్తూ ప్రతి అంశంలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యా విలువలను పాటిస్తున్న విద్యాసంస్థగా లిటిల్ బర్డ్స్ కిడ్స్ ప్లే స్కూల్ ఉందని కొనియాడారూ. చిన్నపిల్లలను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని వారు అభినందించారు. అనంతరం లిటిల్ బర్డ్స్ కిడ్స్ ప్లే స్కూల్ చైర్మన్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... చిన్నపిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే మా స్కూల్ యొక్క లక్ష్యం అన్నారు. చిన్నపిల్లలను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు మంచి వారితో స్నేహం చేసేలా తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. మా స్కూల్లో ఉన్నతమైన విద్యతో పాటు చక్కిటి క్రమశిక్షణతో కూడిన ఆటపాటలు పిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. మంచి విద్యతోపాటు చక్కటి నడవడికను పిల్లలకు నేర్పుతున్నట్లు వివరించారు. అనంతరం చిన్నపిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం స్కూల్ యాజమాన్యం ముఖ్య అతిధులుగా హాజరైన కొత్తకుర్మ శివకుమార్, మంగమ్మ, చిలుక మధుసూధన్ రెడ్డి, తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లిటిల్ బర్డ్స్ కిడ్స్ ప్లే స్కూల్ ప్రిన్సిపాల్ సంధ్యా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం / నగరనిజం : తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతంను తమ యొక్క నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా నాయకులు బోసుపల్లి అరుణ్

## సాయిబాబా దేవాలయం ,జై పూరి కాలనీ ,బండ్లగూడలో శ్రీ వాసవి అన్నపూర్ణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం




నగర నిజం: ప్రతినిధి,నాగోల్ : నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూర్ కాలనీ సాయిబాబా మందిరంలో జై వాసవి అన్నపూర్ణ ఆర్యవైశ్య సంఘము ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్త, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,మొగుళ్ళపల్లి ఉపేందర్ గుప్త,నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్,చైతన్యపురి కార్పొరేటర్ ,రంగ నరసింహ గుప్త,విశిష్ట అతిథిలుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జై వాసవి అన్నపూర్ణ ఆర్యవైశ్య సంఘము ఫౌండర్ అధ్యక్షులు జగిని అశోక్, కోఫౌండర్ ప్రధాన కార్యదర్శి ఎస్ అనిల్ కుమార్, కోఫౌండర్ కోశాధికారి సాయి రమేష్,ఇతర కార్యవర్గ సభ్యులను ఈ సమావేశంలో ఎన్నుకోవడం జరిగింది.

## ఇంటర్నేషనల్ ఉమెన్ మంత్ సెలబ్రేషన్ శ్రీ కలం శెట్టి లయ ఆధ్వర్యంలో లాంగ్ ఎగ్జిబిషన్ కల్చరల్ ,ప్రోగ్రాం




నగర నిజం:ప్రతినిధి,నాగోల్ : ఇంటర్నేషనల్ ఉమెన్ మంత్ సెలబ్రేషన్ శ్రీ కలం శెట్టి లయ ఆధ్వర్యంలో జరిగినటువంటి లాంగ్ ఎగ్జిబిషన్ కల్చరల్ ప్రోగ్రాంలో భాగంగా నాగోల్ డివిజన్,ఇంద్రప్రస్థ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ,ఆహ్వానం మేరకు ,కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా అర్బన్ నూతన అధ్యక్షులు వనపల్లి శ్రీనివాసరెడ్డి గారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ,రంగారెడ్డి జిల్లా మాజీ అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ,కొత్త రవీంద్ర గౌడ్,నాగోల్ కార్పొరేటర్ చింతల్ అరుణ సురేందర్ యాదవ్, చంపాపేట్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, గడ్డి- అన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి జంగారెడ్డి రంగారెడ్డి జిల్లా కౌన్సిలర్ ,మెంబర్ కాట విజయ కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్,కొత్తపేట డివిజన్ సీనియర్ నాయకులు యు. రామకృష్ణ, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరివేక్షించిన కొత్తపేట బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్



నగరనిజం: ప్రతినిధి, కొత్తపేట : కొత్తపేట డివిజన్లోని ఎస్ఆర్ఎల్ కాలనీలో గల తెలంగాణ పార్క్ లో కొత్తపేట డివిజన్ అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్ గారి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను పర్యవేక్షించడం జరిగింది. కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ అన్న గారి సహకారంతో అద్భుతంగా, ఆధునికంగా పార్క్ లో శరవేగంగా అభివృద్ధిలో భాగంగా రకరకాల అందమైన మొక్కలు మరియు చెట్లను, తెప్పించడం జరిగింది. త్వరలోనే వృద్ధులకు, మహిళలకు, యువకులకు అందరికీ అనుగుణంగా ఓపెన్ జిమ్ ప్రారంభమవుతుంది. ఈ అభివృద్ధి వల్ల చుట్టు పరిసరాల అన్ని కాలనీల ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దరంలో సహాయపడుతున్న పవన్ అన్న గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో భాగంగా జంగారెడ్డి, కాటా విజయ , యు.రామకృష్ణ, రింకు గౌర్, చందు, వెంకటేష్ , శ్రీనివాస్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్ ,జన్మదిన వేడుకలు



నగరనిజం:ప్రతినిధి,నాగోల్ :నాగోల్ డివిజన్ పరిధిలోని ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేందర్ యాదవ్ గారి పుట్టినరోజు వేడుకలు వారి నివాసంలో ,పార్టీ అభిమానులు కాలనీ వాసులు మరియు కార్యకర్తల మధ్యన అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.అనంతరం రంగారెడ్డి జిల్లా మాజీ అర్బన్,జిల్లా అధ్యక్షులు ,సామ రంగారెడ్డి మాట్లాడుతూ నిండు,నూరేళ్ల ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ,మీరు రాజకీయపరంగా ఎంతో ఎత్తుకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ భవిష్యత్తులో ఉన్నత పదవులు చేపట్టాలని అన్నారు. అనంతరం నాగోల్ డివిజన్ లోని మున్సిపల్ మహిళ సిబ్బంది కి వారి పుట్టినరోజు సందర్భంగా చీరలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,మీ ప్రేమతో నా గుండె నిండిపోయింది.నా పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన,నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు,ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు.. మీ అభిమానం, ఆప్యాయత,ప్రేమ ఆదరాభిమానాలు ఇలాగే నాపై కలకాలం కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



# టిడిపి కార్పొరేటర్ అభ్యర్థి, సామాజిక కార్యకర్త గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో బ్యాంక్ కాలనీలో చలివేంద్రం ఏర్పాటు




బిఎన్‌రెడ్డి.నగర్ / నగరనిజం :బ్యాంక్ కాలనీ,గాయత్రి నగర్‌లోని సాయిబాబా ఆలయం ఆవరణలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. టిడిపి కార్పొరేటర్ అభ్యర్థి, సామాజిక కార్యకర్త గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. గత 18 సంవత్సరాలుగా సామాజిక సేవలో ఉన్న విజయ్ నేత అనేక హెల్త్ క్యాంపులు, పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. చలివేంద్రాన్ని మజ్జిగ పంపిణీతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కృష్ణవేణి, భవన శ్రీనివాస్, మనోహర్, శేఖర్, నర్స్ మా, సత్యనారాయణ, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. కాలనీ పెద్దలు, ఇతర నాయకులు వెంకటేశ్వరరావు, సుబ్బారావు, సంతోష్, మల్లేష్, రాజు, శేఖర్, అనిల్, శ్రీరాములు, ఉదయ్, ఇమ్రాన్, ఈశ్వర్ నేత, మొదలువారు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వనస్థలిపురంలో ఆయుష్మాన్ రిహబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి




వనస్థలిపురం/నగరనిజం : వనస్థలిపురం ఎఫ్‌సీఐ కాలనీలో రోడ్ నెంబర్ 7లో నూతనంగా ఏర్పాటైన ఆయుష్మాన్ రిహాబిలిటేషన్ కేంద్రాన్ని మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పోన్నం ప్రభాకర్, ఎంపీ ఈటల రాంజేందర్, ఎల్‌బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆధునాతన సదుపాయాలతో రూపొందించిన ఈ రిహాబిలిటేషన్ సెంటర్ అనేక మంది రోగులకు మేలు చేస్తుందని, చికిత్స పొందే వారికి అన్ని విధాలుగా సహాయపడుతుందని పేర్కొన్నారు. ముఖ్యంగా, ఫిజియోథెరపీ, నెయురో రిహాబిలిటేషన్, ఆర్థోపెడిక్ పునరావాసం వంటి విభాగాలతో ఈ కేంద్రం ప్రజలకు మరింత ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు. సామాజిక సేవలో భాగంగా ఇలాంటి కేంద్రాలు మరింత విస్తరించాలని, ప్రత్యేకించి వృద్ధులు, దివ్యాంగులు, తీవ్రమైన ప్రమాదాల్లో గాయపడిన వారికి మెరుగైన సేవలు అందించాలని అన్నారు. నూతనంగా ఈ సెంటర్ ప్రారంభించిన నిర్వాహకులు డా. జీవికేఆర్ గౌడ్, డా. ఎమ్. రాజేందర్ కుమార్, డా. బి. విజయ్ కుమార్, డా. కే. కృష్ణారెడ్డిలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం, సామ రంగారెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి, బండి దీక్షిత్, పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.







# యువత భగత్ సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

## ఆర్య నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వరంలో ఘనంగా భగత్ సింగ్ 94 వ వర్ధంతి



సికింద్రాబాద్, మార్చి 23 ( నగరనిజం ) : యువత భగత్ సింగ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఆర్య నగర్ యూత్ అసోసియేషన్ కమీటీ సభ్యులు అన్నారు. భగత్ సింగ్ 94 వ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం నాడు తార్నాక డివిజన్ శాంతినగర్ సమీపంలో ఆర్య నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఆర్య నగర్ యూత్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ... దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరికంభాన్ని ముద్దాడిన యువ కిషోరం భగత్ సింగ్ అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. దేశానికి సంపూర్ణ స్వతంత్ర్యం కావాలని అందరినీ కూడు, గూడు, నీడ, విద్య, వైద్యం అందరికీ అందాలని వాటికోసం పోరాటం చేసిన గొప్ప మహనీయుడు భగత్ సింగ్ అని అన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించిన విప్లవ వీరులు భగత్ సింగ్ అన్నారు. నేటి యువత డ్రగ్స్,గంజాయికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత డ్రగ్స్,గంజాయికి దూరంగా ఉండాలన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాడాలన్నారు. భగత్ సింగ్ ను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, నాగరాజ్ సురేందర్, బిక్షపతి, హరికృష్ణ, గౌతం, స్వామి, విజయ్, శ్రీనివాస్, చందు, పింటు, చరణ్, గయాని, ఉదయ్, కలం, మున్నా, నరేష్, కుమార్ షాను గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# మధుర జ్ఞాపకాలతో పరిసరాలను మైమరపించిన జడ్పీహెచ్‌ఎస్ బాటసింగారం పూర్వ విద్యార్థులు

## 1999-2000 బ్యాచ్ 10వ తరగతి విద్యార్థులు






అబ్దుల్లాపూర్‌మెట్ / నగరనిజం : దాదాపు 25 ఏళ్ళ క్రితం వాళ్ళంతా ఒకే స్కూల్లో చదువుకున్నారు. ఆ తర్వాత ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. కొందరు ప్రైవేటు ఉద్యోగాలు చేస్తుంటే మరికొందరు ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. ఇంకొందరు వ్యాపారాలు చేసుకుంటున్నారు. వీళ్ళంతా 25 ఏళ్ళ తర్వాత బాటసింగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొని ఇలా కలుసుకున్నారు. ఆపూర్వ కలయిక వేల ఆనందంతో ఆటలాడుకున్నారు. పాటలు కూడా పాడుకున్నారు. మరోసారి చిన్నపిల్లల్లా మారి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. వీళ్ళంతా రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం =బాటసింగారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న విద్యార్థులు. ఇన్నాళ్ళకు చిన్ననాటి మిత్రులను కలుసుకోవడంతో చెప్పలేని అనుభూతికి లోనయ్యారు. -సంతోషంతో అలయి బలాయ్ చేసుకున్నారు. చదువుకునే రోజుల్లో చేసిన కొంటె పనులను గుర్తు చేసుకొని ఎంజాయ్ చేశారు. అనంతరం గురువులు శాలువాలు పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయెడ్డి, రంగయ్య, నరసింహారావు, హేమలత, నిర్వాహకులు మొగుళ్ళ సంతోష్రెడ్డి, బచ్చిగళ్ళ భూపాల్, సుక్క లింగస్వామి, మేడిపల్లి బాల్రాజ్ గౌడ్, బండిగారి రాజేశ్వర్, గిరిజ, హేమలత తదితరులు ఉన్నారు.

# సహభవన టౌన్షిప్ డి బ్లాక్‌లో పోటాపోటీగా ఎన్నికలు




నాగోల్ /నగరనిజం: నాగోల్ డివిజన్ పరిధి బండ్లగూడ సహభవన టౌన్షిప్ డి బ్లాక్ లో మ్యాక్ యాక్ట్ ప్రకారం ఎన్నికలు ఆదివారం నాడు ఎంతో పోటాపోటీగా జరిగాయి. ఇందులో భాగంగా 18 మంది పోటీ చేయడం జరిగింది. అందులో 12 మంది డైరెక్టర్లుగా ఎంపికయ్యారు. అందులో ఐదు మందికి పదవి ఇవ్వడం జరిగింది. చైర్మన్ గా కొంౘ ధర్మేందర్, వైస్ చైర్మన్ గా నునావత్ ప్రవీణ్ కుమార్, సెక్రటరీగా సునీత, జాయింట్ సెక్రటరీ గా వినోద్ కుమార్, కోశాధికారిగా మమత ఎన్నికవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఓటు వేసి గెలిపించిన డి బ్లాక్ అపార్ట్మెంట్ వాసులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తాము ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటూ డి బ్లాక్ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పెండింగ్ పనులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు. మొత్తం డి బ్లాక్ లో ఎనిమిది వందల ఇరవై కుటుంబాలలో 384 మంది ఓటు హక్కు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది. 274 మంది ఓటును వినియోగించుకోవడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిధంగా డైరెక్టర్లు గా మౌనిక, సిరికొండ శివకుమార్, జ్ఞాన చందర్ అరిగేలా, తుకారం గౌడ్, నకిర్తి నరేష్, అంతటి అశ్విని, యరందాస్ సురేష్ బాబు లను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**

# గ్లేసియర్‌ల సంరక్షణే తుది పాడిగా నీటి పరిరక్షణ: ప్రొఫెసర్ పి.జి. శాస్త్రి







హైదరాబాద్, మార్చి 22/ నగరనిజం : ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా , గచ్చిబౌలిలో శనివారం జరిగిన ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మాజీ డైరెక్టర్, ర్యాంకీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అధిపతి ప్రొఫెసర్ పి.జి. శాస్త్రి మాట్లాడుతూ, నీటి మూలాల దగ్గరే మనిషి నాగరికత ఆవిర్భవించిందని తెలిపారు. జనాభా పెరుగుదల, గ్లోబల్ వార్మింగ్ కారణంగా నీటి వనరులు తగ్గిపోతున్నాయని, శతాబ్దాలుగా ఉన్న హిమనదాలు క్రమంగా కరిగిపోతున్నాయని హెచ్చరించారు. గ్లేసియర్‌లు నశిస్తే భూమిపై జీవం ముప్పుకు గురవుతుందని ఆయన అన్నారు. ప్రొఫెసర్ శాస్త్రి తన ప్రెజెంటేషన్‌లో గంగోత్రి, కిలిమంజారో, సియాచిన్, గ్రీన్‌లాండ్, మిలాం, పిండారి గ్లేసియర్‌లు 1780 నుండి 2015 వరకు కరిగిపోతూ ఎలా తగ్గిపోతున్నాయో వివరించారు. గత 50 సంవత్సరాలలో వీటి క్షీణత మరింత వేగంగా సాగిందని తెలిపారు. భారతదేశం సుమారు 2,800 చిన్నా, పెద్ద నీటి ప్రాజెక్టులను నిర్మించినప్పటికీ, దేశ జనాభా 18% ఉన్నప్పటికీ, నీటి భద్రత విషయంలో చైనా, అమెరికా దేశాలకు తక్కువగానే ఉందని ఆయన పేర్కొన్నారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అనుపమా మహాంతి మాట్లాడుతూ, స్వచ్ఛమైన నీరు ప్రధానంగా అంటార్కిటికా, గ్రీన్‌లాండ్, ఉత్తర అమెరికా, భారతదేశంలోని హిమపర్వత ప్రాంతాల్లోనే దొరుకుతోందని చెప్పారు. గ్లేసియర్‌లు కరుగితే తాగునీటి కొరత తీవ్రమవుతుందని, సముద్ర మట్టం పెరిగి తీరప్రాంతాలు మునిగిపోతాయని హెచ్చరించారు. ఇప్పటికే దక్షిణ భారత రిజర్వాయర్లలో నీటి నిల్వలు కేవలం 25% మాత్రమే ఉన్నాయని, హైదరాబాద్ వంటి నగరాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాపై ప్రజలు ఆధారపడుతున్నారని తెలిపారు. కృష్ణా నదీ యాజమాన్య మండలి మాజీ ఛైర్మన్ ఎ. పరమేశం మాట్లాడుతూ, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ తగినంతగా లేకపోవడంతో తాగునీటి సంక్షోభం ఏర్పడుతోందని అన్నారు. రిటైర్డ్ చీఫ్ ఇంజనీర్ జంబుల్ రెడ్డి, శాద్‌నగర్ ప్రాంతంలో కొత్త ప్రాజెక్టును నిర్మిస్తే, గురుత్వాకర్షణ శక్తి ద్వారా హైదరాబాద్‌కు తాగునీటి సరఫరా మెరుగుపడుతుందని సూచించారు. ఇంజనీరింగ్ ఇన్‌స్టిట్యూట్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ నాగభూషణ్ రావు మాట్లాడుతూ, పర్యావరణ కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్, నీటి కొరతకు మానవ నిర్లక్ష్యమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. ఇంజనీరింగ్ ఇనిస్టిట్యూట్ మాజీ అధ్యక్షుడు జి.ఎల్. రావు, దీర్ఘకాలిక నీటి పరిరక్షణ వ్యూహాన్ని రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇంజనీరింగ్ కాలేజ్ డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు మాట్లాడుతూ, భూమి, నీరు, అగ్ని, గాలి, ఆకాశం అనే ఐదు మూలాలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. హిమాలయాల్లోనే ప్రపంచంలోని స్వచ్ఛమైన నీరు దాగి ఉందని, 2025 ప్రపంచ నీటి దినోత్సవం థీమ్‌గా "గ్లేసియర్ సంరక్షణ"ను ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని వివరించారు. మెట్రో వాటర్ బోర్డ్ డైరెక్టర్ వి.ఎల్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, గత వేసవిలో 8.5 లక్షల నీటి ట్యాంకర్లు సరఫరా చేయగా, ఈ ఏడాది వేసవి ప్రారంభంలోనే ఇప్పటికే 4.5 లక్షల ట్యాంకర్లు పంపిణీ చేశామని తెలిపారు. హైదరాబాద్ నగరానికి రోజుకు 550 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరమని, ప్రతి ఒక్కరూ నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సదస్సును ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ ఇండియా వాటర్ రిసోర్స్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఎం. రాజశేఖర్ రెడ్డి, జి. నరేష్, ఎస్.ఎ. కవిత, పలువురు ఇంజనీరింగ్ విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.




NN NEWS
నగర నిజం